మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY




| రాజన్న సిరిసిల్ల | సోమవారం | 25.05.2026 | సంపుటి : 01 | సంచిక : 139 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | MONDAY | 25.05.2026 | Volume : 01 | Issue :139 | Pages : 12 | Cost : 2/- |

## ఒకే కుటుంబంలోని 8 మంది మృతి

- ఆల్చిప్పల కోసం వెళ్లి నదిలో మునిగి..
- ఉత్తర కన్నడ జిల్లాలో ఘోరం
- ఒక్కసారిగా నీటి మట్టం పెరగడమే కారణం


2లో

# నీట్ లీకేజీపై మోడీ మౌనం

### ప్రమాదంలో లక్షల మంది విద్యార్థుల భవిష్యత్
### ప్రధాని స్పందించరేం : రాహుల్ గాంధీ ఫైర్



**న్యూఢిల్లీ, మే 24:** నీట్-యూజీ 2026 పేపర్ లీక్ వివాదంపై ప్రధాని మోడీ మౌనం వహించడాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా విమర్శించారు. వరుసగా జరుగుతున్న నీట్ పేపర్ లీక్‌లకు ప్రభుత్వ ఉదాసీనతే కారణమని పేర్కొన్నారు. అందుకే దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే పదవి నుంచి తప్పుకోవాలని మరోసారి డిమాండ్ చేశారు. తెలంగాణలోని హైదరాబాద్‌లో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యూఐ) ఆధ్వర్యంలో జరిగిన నిరసన వీడియోను జతచేస్తూ రాహుల్ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. అందులో రాహుల్ ప్రధాని మోడీపై విమర్శలు గుప్పించారు. "లక్షలాది మంది యువకులు రోడ్లపైకి వచ్చినప్పుడు, 22 లక్షల మంది పిల్లల భవిష్యత్ ప్రమాదంలో పడినప్పుడు కూడా ప్రధాని మిగతా2లో...




## కలకలం రేపుతున్న ఎబోలా వైరస్..

### - ఏపీలో అప్రమత్తం

**అమరావతి , మే 24:** ప్రపంచాన్ని వణికిస్తున్న ప్రాణాంతక ఎబోలా వైరస్ కేసులు పెరుగుతున్న కారణంగా ఏపీ ప్రభుత్వం అప్రమత్తమయ్యింది. సూడాన్, కాంగో, ఉగాండాల నుంచి ఆంధ్రప్రదేశ్‌లోకి వచ్చే వారికి వైద్య పరీక్షలు జరుపాలని నిర్ణయించింది. మిగతా2లో...

## చర్చలలో గణనీయ పురోగతి : అమెరికా

### ● శాంతి ఒప్పందంపై విస్తృత చర్చలు : ట్రంప్ అణు కార్యక్రమంపై చర్యలకు అంగీకరించం : ఇరాన్



**వాషింగ్టన్/టెహ్రాన్, మే 24:** ఇరాన్‌తో జరుగుతున్న శాంతి చర్చలలో 'గణనీయ పురోగతి' కన్పిస్తోందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో చెప్పారు. అయితే ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండకుండా చేయాలన్న అమెరికా లక్ష్యాన్ని ఆయన పునరుద్ఘాటించారు. 'ఇరాన్ వద్ద ఇకపై అణ్వాయుధం అనేదే ఉండకూడదు. ఈ విషయంలో మా అధ్యక్షుడు చాలా స్పష్టమైన వైఖరితో ఉన్నారు' అని అన్నారు. హోర్ముజ్ జలసంధిలో ప్రయాణి స్తున్న నౌకలను ధ్వంసం చేస్తామంటూ ఇరాన్ చేస్తున్న హెచ్చరికలు ప్రమాదకర సంప్రదాయానికి తెర తీస్తున్నా యని చెప్పారు. 'అది వారి సొంతం కాదు. అది అంతర్జాతీయ జలమార్గం. దానిని ఉపయోగించుకుం టున్న వాణిజ్య నౌకలను ధ్వంసం చేస్తామని వారు చెబుతున్నారు.ఇది చట్టవిరుద్ధం' అని అన్నారు. అంతకుముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ శాంతి ఒప్పందంపై విస్తృత చర్చలు జరుగుతున్నాయని మిగతా2లో...



## సీఎంతో తమిళనాడు మంత్రి భేటీ

**హైదరాబాద్, మే 24:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో తమిళనాడు మంత్రి పి విశ్వనాథన్ భేటీ అయ్యారు. ఆదివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సీఎం అభినందించారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాల గురించి సీఎంను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల తమిళనాడులో జరిగిన ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ తరుపున విజయం సాధించి మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మిగతా2లో...

## మక్కలు కొనేందుకు మరో రూ.1800 కోట్లకు ఆమోదం

### కొనుగోళ్లపై కేంద్రం స్పందించకపోవడంతోనే ఈ నిర్ణయం : మంత్రి తుమ్మల



**హైదరాబాద్, మే 24:** ఎన్నిసార్లు లేఖలు రాసినా...కేంద్ర మంత్రులకు విన్నవించినా మక్కల కొనుగోళ్లపై కేంద్రం స్పందించడం లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. మొక్కజొన్న కొనుగోళ్ల కోసం ఇప్పటికే కేటాయించిన రూ.4 వేల కోట్లకు అదనంగా మరో రూ.1800 కోట్లకు సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం తెలిపారని ప్రకటించారు. ఆదివారం ఈ మేరకు మంత్రి తుమ్మల ఒక ప్రకటన విడుదల చేశారు. యాసంగి 2025-26 సీజన్‌లో రాష్ట్రంలో మొక్కజొన్న సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందన్నారు. ఈ సీజన్ లో మొక్కజొన్న సాగు 16.13 లక్షల ఎకరాలకు పెరిగిందని చెప్పారు. ఎకరాకు సగటు దిగుబడి 26.57 క్వింటాళ్లుగా నమోదవ్వడంతో మొత్తం ఉత్పత్తి 42.87 లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందనీ, రైతులకు కనీస మద్దతు ధర అందేలా ప్రభుత్వం ఇప్పటికే రూ.4,172.94 కోట్ల గ్యారంటీ ఇవ్వగా, అదనంగా మరో 6.53 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు రూ.1867.77 కోట్ల బ్యాంకు గ్యారంటీకి క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నదని వివరించారు.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 354 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు మిగతా2లో...

## చంద్రబాబు అణచివేత చర్యలతో ఏపీలో ప్రజాస్వామ్యం ప్రమాదం : వైఎస్ జగన్



**అమరావతి, మే 24:** ఏపీలో చంద్రబాబు అణచివేత చర్యలతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నియంతలా మారిన చంద్రబాబు పోలీసు రాజ్యాన్ని నడిపిస్తున్నారని ట్విటర్‌లో ఆరోపించారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులు, జర్నలిస్టులు, సోషల్ మీడియా యాక్టివిస్టుల గొంతు నులుముతున్నారని వెల్లడించారు. గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గం మామిళ్లపల్లెలో కాపు సామాజిక వర్గానికి చెందిన రైతుల పరామర్శకు వెళ్తున్న వైసీపీ నేతలు మిగతా2లో...

## నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళా వారోత్సవాలు

### ● తెలంగాణ మహిళా సాధికారతకు కొత్త దిశ ● కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే సంకల్పం ● ఆదాయ వనరులు కల్పిస్తున్న ప్రజా ప్రభుత్వం



**హైదరాబాద్, మే 24:** రాష్ట్రంలో మహిళా సాధికారతకు ప్రజా ప్రభుత్వం కొత్త అర్థం చెబుతోంది. ఒకప్పుడు కేవలం పొదుపు సంఘాలుగా ఉన్న మహిళా స్వయం సహాయక బృందాలు ప్రజా ప్రభుత్వ ప్రోత్సాహంతో ఇప్పుడు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక భాగస్వామ్య శక్తులుగా ఎదుగుతున్నాయి. ఆడబిడ్డలను సంక్షేమ లబ్ధిదారుల స్థాయి నుంచి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో మిగతా2లో...



## కాంగ్రెస్‌ను మూసీలో కలపాలి: కెటిఆర్

**హైదరాబాద్, మే 24:** రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతుల కళ్ల నుంచి రక్తం కారుతోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. కాంగ్రెస్ రెండున్నరేళ్ల పాలనలో అందరకీ అన్యా యం జరిగిందని అన్నారు. అంబర్ పేటలో బిఆర్ఎస్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. మిగతా2లో...

## కార్మికులు, లారీల కొరత వల్లే ధాన్యం తరలింపు ఆలస్యమైంది : ఉత్తమ్



**హైదరాబాద్, మే 24:** వ్యవసాయ ఉత్పత్తులను ఇంత భారీగా కొన్న రాష్ట్రం మరొకటి లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఖరీఫ్, రబీ పంటలకు కలిపి రూ. 42 వేలకోట్ల నుంచి రూ. 45 వేల కోట్లు చెల్లిస్తున్నామని అన్నారు. ఇన్ని వేల కోట్లతో వరి ధాన్యం కొనుగోలు ఎక్కడా, ఎప్పుడూ జరగలేదని, కార్మికులు, లారీల కొరత వల్లే ధాన్యం తరలింపు ఆలస్యమైందని అన్నారు. ఈ సందర్భంగా మిగతా2లో...

## మీడియా సంస్థలపై కేంద్రమంత్రి బండి పరువు నష్టం దావా

### - 57 పేజీలతో కూడిన కేసు దాఖలు



**హైదరాబాద్, మే 24:** తన పరువుకు భంగం కలిగేలా వార్తలు, కథనాలు ప్రసారం చేశారంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ మీడియా సంస్థలు, ఎక్స్ ఖాతాలు, యూట్యూబ్ లింకులపై ఆయన పరువు నష్ట దావా వేశారు. ఆదివారం ఈమేరకు ఆయన మీడియాకు 257 పేజీలతో కూడిన మిగతా2లో...

# ఒకే కుటుంబంలోని 8 మంది మృతి

**సిరాలి , మే 24:** కర్నా టకలోని ఉత్తర కన్నడ జిల్లా భట్కల సమీపంలోని తత్తెహక్కలు నదిలో నత్తగుల్లల సేకరణ కోసం దిగిన ఒకే కుటుంబానికి చెందిన 11 మంది గల్లంత య్యారు. సమాచారం అందుకున్న పోలీ సులు, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో 8 మంది మృతదేహాలను వెలికితీశారు. మృతులంద రినీ భట్కల తాలూకా సిరాలి గ్రామానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. మిగిలిన వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ విషాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం (ఎక్స్‌గ్రేషియా) ప్రకటించారు. "ఉత్తర కన్నడ జిల్లాలోని నదీతీర ప్రాంత ప్రజలు సీజనల్‌గా ఇలా నత్త గుల్లలు సేకరిస్తుంటారు. అదే విధంగా శిరాలీ గ్రామానికి చెందిన సుమారు 14 మంది నత్తగుల్లల (కప్పగుల్లలు) సేకరణ కోసం నదిలోకి దిగారు. అయితే వారు నీటి మట్టాన్ని సరిగ్గా అంచనా వేయకుండా లోతైన ప్రాంతంలోకి వెళ్లినట్టు తెలుస్తోంది. ఆ సమయంలో ఒక్కసారిగా నీటి ప్రవా హం పెరగడంతో ఒకరిద్దరు కొట్టుకుపో యారు. దీనితో వారిని రక్షించేందుకు మరికొందరు నదిలోకి దూకారు. కానీ వారు కూడా బలమైన నీటి ప్రవాహంలో చిక్కుకుపోయారు. "ఇప్పటి వరకు 8 మంది మృతదేహాలను వెలికితీశాం. మిగి లిన వారి కోసం గాలింపు చర్యలు జరుగు తున్నాయి" అని పోలీసులు తెలిపారు. **మృతుల వివరాలు** మృతులను ఉమేశ్ మంజునాథ్ నాయక్ (40), లక్ష్మి మహాదేవ్ నాయక్ (42), లక్ష్మి జట్టప్ప నాయక్ (30), లక్ష్మి అప్పన్న నాయక్ (60), లక్ష్మి శివరామ్ నాయక్ (49), జ్యోతి మస్తమ్మ నాయక్ (34), మాలతి నాయక్ (38), మస్తమ్మ నాయక్ (60)గా గుర్తించారు. ఇక నీటి ప్రవాహంలో చిక్కుకున్న నాగరత్న, మహాదేవిలను రక్షించి, వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. రెస్క్యూ సిబ్బంది, పోలీసు బృందాలు, స్థానికులు నదిలో ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ఒకే కుటుంబానికి చెందిన 8 మంది చనిపోవడంతో స్థానికంగా విషాద ఛాయలు అలముకున్నాయి. **ప్రమాదానికి కారణం?** ఈ ప్రాంతంలో కురిసిన వర్షాల కారణంగా నదిలీ ప్రవాహ ఉధృతి ఒక్కసారిగా పెరిగిందని, గుల్లలను సేకరిస్తూ నదిలోని లోతైన ప్రాంతాల్లోకి వెళ్లిన పలువురు ఈ ప్రవాహంలో చిక్కుకొని కొట్టుకొనిపోయారని పోలీసులు పేర్కొన్నారు. "చేపల వేటలాగే, నత్తగుల్లలు సేకరణ కొందరికి జీవనోపాధి కల్పించే ఒక వృత్తిగా ఉంది. మునిగి పోయిన వారిలో చాలా మందికి ఈ పనిలో మంచి అనుభవం ఉంది. వారిలో చాలా మందికి ఈత కూడా వచ్చు. అందుకే ప్రమాదానికి గల కారణాలపై ఇంకా నిర్ధరించాల్సి ఉంది" అని పోలీసులు తెలిపారు.

# చర్చలలో గణనీయ పురోగతి : అమెరికా

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. హార్ముజ్‌ను తిరిగి తెరవడం జరుగుతుందని అన్నారు. ఇరాన్ తాజా ప్రతిపాదనను సమీక్షించి ఒప్పందానికి తుది రూపు ఇవ్వాలని ఆయన ప్రాంతీయ నేతలను కోరారు. 'ఒప్పందం పైన అయినా సంతకం జరగాలి. లేకుంటే వారిపై తీవ్రంగా దాడి అయినా జరగాలి' అని అన్నారు. ఇరాన్‌తో ఒప్పందం కుదరడానికి, కుదరకపోవడానికి సమానంగా అవకాశాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. కాగా తన అణు కార్యక్రమానికి సంబంధించిన ఎలాంటి చర్యలకు టెహ్రాన్ అంగీకరించలేదని ఇరాన్ ప్రభుత్వ మీడియా తెలిపింది. జలసంధి మీదుగా నౌకల రాకపోకలు పూర్వపు స్థితికి చేరుకోబోవని స్పష్టం చేసింది. **సుప్రీం నేత నిర్ణయమే ఫైనల్ : పెజెష్కియాన్** టెహ్రాన్‌తో విస్తృత చర్చలు జరుగుతున్నాయంటూ ట్రంప్ చేసిన ప్రకటనపై ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ స్పందిస్తూ సుప్రీం నేత అనుమతి లేకుండా ఎలాంటి నిర్ణయం తీసుకోబోమని చెప్పారు. ఏ నిర్ణయమైనా సుప్రీం జాతీయ భద్రతా మండలి నిర్ణయానికి లోబడే ఉంటుందని అన్నారు. ఇదిలావుండగా ఇరాన్ నేతలతో చర్చలు జరిపిన అనంతరం పాకిస్తాన్ మిలిటరీ చీఫ్ అశిం మునీర్ ఇస్లామాబాద్ చేరుకున్నారు. తుది అవగాహన దిశగా పురోగతి ప్రోత్సాహకరంగా ఉన్నదని పాక్ వ్యాఖ్యానించింది. మరోవైపు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ, అమెరికా అధికారుల మధ్య నెలకొన్న అభిప్రాయ బేధాలను తొలగించేందుకు ఖతార్, ఈజిప్ట్, తుర్కియే, సౌదీ అరేబియా, పాకిస్తాన్ వంటి ప్రాంతీయ మధ్యవర్తిత్వ దేశాలు అనేక దఫాలుగా చర్చలు జరుపుతు న్నాయి. యుద్ధానికి ముగింపు పలికేందుకు ఉద్దేశించిన అవగాహనా ఒప్పందంపై జరుగుతున్న చర్చలు తుది దశలో ఉన్నాయని ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ధృవీకరించారు.

**ప్రతిపాదిత ఒప్పందంలో ఏముంది?**

హార్ముజ్ జలసంధిని క్రమేపీ తెరవడం, ఇరాన్‌పై అమెరికా విధించిన ఆంక్షలను తొలగించడం, స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తులను విడుదల చేయడం వంటి అంశాలు ప్రతిపాదిత ఒప్పందంలో ఉన్నాయని తెలుస్తోంది. విస్తృతమైన, మరింత సవివరమైన తుది ఒప్పందంపై 30 నుంచి 60 రోజుల పాటు చర్చలు జరుగుతాయని ఇరాన్ విదేశాంగ ప్రతినిధి చెప్పారు. యుద్ధానికి ముగింపు పలకడం, అమెరికా దిగ్బంధాలను తొలగించడం, హార్ముజ్ జలసంధిలో స్థిరత్వాన్ని సాధించడం వంటి అంశాలకు శాంతి చర్చలలో ప్రాధాన్యత ఇస్తున్నామని ఇరాన్ తెలిపింది. చమురు ఎగుమతులపై ఆంక్షలు ఎత్తివేయడం, స్తంభింపజేసిన ఆస్తులను విడుదల చేయడం వంటి అంశాలు తమకు పెద్దగా ప్రాధాన్యత కలిగినవి కావని చెప్పింది. పాక్ నేతృత్వంలో జరుగుతున్న మధ్యవర్తిత్వ ప్రయత్నాలకు మద్దతు ఇస్తున్నందుకు ఖతార్‌కు కృతజ్ఞతలు తెలిపింది. **భద్రతా సేవల కోసమే హార్ముజ్‌లో టోల్ వసూలుపై ఇరాన్** వ్యూహాత్మక హార్ముజ్ జలసంధిని దాటేందుకు వాణిజ్య నౌకల వద్ద వసూలు చేస్తున్న ఫీజులు, టోల్స్ భద్రతా చర్యలలో భాగమేనని ఇరాన్ స్పష్టం చేసింది. నౌకలకు భద్రత కల్పించేందుకే తాము వాటిని వసూలు చేస్తున్నామని తెలిపింది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్‌తో సమన్వయం చేసుకుంటూ గత 24 గంటల వ్యవధిలో 30కి పైగా నౌకలు హార్ముజ్‌ను దాటాయని చెప్పింది. కాగా అమెరికాతో భవిష్యత్తులో చర్చలు జరగాలంటే యుద్ధాన్ని అన్ని రకాలుగా ఆపాల్సిందేనని ఇరాన్ అధికారి ఒకరు అన్నారు. ఒప్పందం కుదరాలంటే సానుకూల దౌత్య వాతావరణం ఒక్కటే సరిపోదని విశ్వసనీయ వర్గాలు తేల్చి చెప్పాయి.

# మక్కలు కొనేందుకు మరో రూ.1800 కోట్లకు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

చేసి ఇప్పటికే 12.85 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను 2,33,000 మంది రైతుల నుంచి సేకరించామని చెప్పారు. రూ.1100 కోట్లతో జొన్న కొనుగోళ్లకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పొద్దుతిరుగుడు పంటను 25 శాతానికి మించి కొనుగోలు చేయాలనీ, జిల్లాల వారీగా జొన్న కొనుగోళ్ల ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. పదేండ్లలో మొక్కొజొన్న కొనుగోళ్లకు ఖర్చు చేసిన మొత్తాన్ని తమ ప్రభుత్వం ఈ ఒక్క సీజన్లోనే ఖర్చు చేస్తున్నదని వివరించారు. జొన్న కొనుగోళ్లలో పదేండ్లలో దానికంటే ఇప్పటికే రెండింతలు ఖర్చు చేశామని తెలిపారు. రాష్ట్రంలోని రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మొక్కజొన్న, జొన్న, పొద్దుతిరుగుడు పంటల కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నదన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో మొక్కజొన్న కొనుగోళ్ల కోసం మొత్తం రూ.5063 కోట్ల మేర మాత్రమే ఖర్చు చేయగా, తమ ప్రభుత్వం మాత్రం రైతుల ప్రయోజనాల కోసం ఈ ఒక్క యాసంగి సీజన్‌లోనే దాదాపు రూ.6000 కోట్ల మేర వ్యయం చేస్తోందని స్పష్టం చేశారు.
ప్రస్తుతం మార్కెట్లో జొన్న ధర క్వింటాకు సుమారు రూ.2000 మాత్రమే ఉండగా కేంద్రం నిర్ణయించిన ఎమ్ఎస్‌పీ రూ.3699గా ఉందని చెప్పారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు రూ.1100 కోట్లకు పైగా వ్యయంతో జొన్న కొనుగోళ్లు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 4.03 లక్షల ఎకరాల్లో జొన్న సాగు జరిగి 4.03 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉన్నట్లు తెలిపారు. జిల్లాల వారీగా జొన్న కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. గత ప్రభుత్వం పదేండ్లలో జొన్న కొనుగోళ్ల కోసం కేవలం రూ.374 కోట్లు ఖర్చుపెట్టిందని విమర్శించారు. పొద్దుతిరుగుడు పంట విషయంలో కేంద్ర ప్రభుత్వం కేవలం 25 శాతం కొనుగోలు పరిమితి మాత్రమే అనుమతించిందనీ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆ పరిమితికి మించి కొనుగోళ్లు చేపట్టాలని నిర్ణయించిందని వివరించారు. ప్రస్తుతం పొద్దుతిరుగుడు ఎమ్ఎస్‌పీ క్వింటాకు రూ.7721 ఉండగా మార్కెట్ ధర రూ.5376 మాత్రమే ఉండటం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.
కేంద్రానికి పంపిన ప్రతిపాదనలతో పాటు రాష్ట్ర పూల్ ద్వారా అదనంగా 10,175 మెట్రిక్ టన్నుల కొనుగోలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నామన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, మార్కెట్‌లో ధరలు స్థిరీకరించడం, రైతు ఆదాయాన్ని రక్షించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

# నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళా వారోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

"ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక"లో భాగంగా మే 25 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళా వారోత్సవాలు నిర్వహించనున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన, ఉపాధి అవకాశాలు, ఆరోగ్యం, పోషణ, పారిశ్రామిక ప్రగతిని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు. మహిళా వారోత్సవాల సందర్భంగా పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖలు, సెర్ప్, మెప్మాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు, ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పారిశ్రామిక ప్రదర్శనలు, ఆరోగ్య శిబిరాలు, యువతులకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మహిళా సాధికారత కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళలను లబ్ధిదారుల స్థాయి నుంచి పారిశ్రామిక వేత్తలుగా, సంపద సృష్టికర్తల స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళా సంఘాలకు ఐదేళ్లలో బ్యాంక్ లింకేజీ ద్వారా లక్ష కోట్ల రూపాయల రుణ సదుపాయం కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు మహిళా సంఘాలకు రూ.60,487 కోట్ల రుణాలు అందించారు. వీటి ద్వారా లక్షల సంఖ్యలో మహిళలు సొంతంగా వ్యాపారాలు చేసుకుంటున్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తున్నారు. ఇప్పటి వరకు రూ.1,397 కోట్ల వడ్డీ రాయితీ మహిళా సంఘాలకు ప్రభుత్వం చెల్లించగామహిళా వారోత్సవాల్లో మరో రూ.650 కోట్లను చెల్లించనున్నారు. 'ఇందిరా మహిళా శక్తి' కార్యక్రమం ద్వారా మహిళలను స్వయం ఉపాధి రంగంలో బలోపేతం చేస్తున్నారు.

# కోకాపేటలో భారీ అగ్నిప్రమాదం..

● ఒక్కసారిగా చెలరేగిన మంటలు



**హైదరాబాద్ , మే 24:** హైదరాబాద్ నగరంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఆదివారం సాయంత్రం కోకాపేటలోని మూవీ టవర్స్ అపార్ట్ మెంట్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ మంటలు క్రమంగా అపార్ట్ మెంట్ లోని ఫ్లాట్లకు వ్యాపించే అవకాశం ఉండటంతో.. అపార్ట్ మెంట్ వాసులు భయంతో బయటికి పరుగులు తీశారు. సి -- బ్లాక్ లోని సెల్లార్ మంటలు చెలరేగడంతో.. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారమివ్వగా.. ఫైరింజన్లు ఘటనా ప్రాంతానికి చేరుకుని మంటల్ని ఆర్పేందుకు శ్రమిస్తున్నాయి. కాగా.. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. ఏరియా పోలీసులు ఇప్పటికే ఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. ఈ అగ్నిప్రమాద ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కలకలం రేపుతున్న ఎబోలా వైరస్..

(మొదటి పేజీ తరువాయి)

విశాఖ, విజయవాడ, తిరుపతి విమానాశ్రయాలపై ప్రత్యేక దృష్టిని సారించాలని ఆదేశించింది. వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వైద్యాధికారులు ఎబోలాపై అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వైరస్ లక్షణాలున్న వారిని క్వారంటైన్ చేస్తామని ఆయన వెల్లడించారు. ఓడరేవులతో పాటు రోడ్డు మార్గాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కాగా ఎబోలాకు గురైన వారికి తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులు, విపరీతమైన వాంతులు, విరేచనాలు, ముక్కు, నోరు, అంతర్గత అవయవాల నుంచి తీవ్రమైన రక్తస్రావం జరుగుతుందని వివరించారు. కాగా ప్రపంచ ఆరోగ్య సంస్థ మధ్య ఆఫ్రికాలోని ఉగాండా,కాంగో దేశాల్లో హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించింది. నమోదైన కేసుల్లో దాదాపు 50 శాతం మరణాలు సంభవిస్తుండడంతో వైరస్ వ్యాప్తి ఆందోళన కలిగిస్తోంది.

# నీట్ లీకేజీపై మోడీ మౌనం

(మొదటి పేజీ తరువాయి)

మోడీ మౌనం గా ఉంటున్నారు. అంటే ఈ ప్రభుత్వం సమాధానం చెప్ప డంపై కాకుండా, తప్పించుకోవడంపైనే దృష్టి పెట్టింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి, నీట్ వంటి పేపర్ లీక్‌లను అరికట్టడానికి ఒక పటిష్టమైన వ్యవస్థ ఏర్పాటు చేసే వరకు మేము విశ్రమించం." అని రాహుల్ గాంధీ తెలిపారు. **విద్యార్థుల కలలపై దాడి!...** నీట్ పేపర్ లీక్ సమస్యపై ఎన్ఎస్‌యూఐ తనదైన రీతిలో స్పందించింది. నీట్–యూజీ 2026 పేపర్ లీక్ అనేది '22 లక్షల మంది విద్యార్థుల కలలపై జరిగిన దాడి' అని అభివర్ణించింది. విద్యార్థుల భవిష్యత్‌తో చలగాటమాడటాన్ని ఇకపై సహించేది లేదని, ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. నీట్ పేపర్ లీక్‌కు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

# సీఎంతో తమిళనాడు మంత్రి భేటీ

(మొదటి పేజీ తరువాయి)

గతంలో ఆయన తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి ఇన్‌చార్జీ బాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్ర నాయకులతో ఆయనకు సత్ససంబంధాలున్నాయి.

# చంద్రబాబు అణచివేత చర్యలతో ఏపీలో ప్రజాస్వామ్యం ప్రమాదం : వైఎస్ జగన్

(మొదటి పేజీ తరువాయి)

జోగి రమేష్, జూపూడి ప్రభాకర్, వరికూటి అశోక్‌బాబు, పీట నాగ మోహన్ కృష్ణ, అంబటి మురళి తదితర నాయకులు, కార్యకర్తలపై పోలీసుల దాడి అత్యంత హేయమని అన్నారు. శాంతియుతంగా నిరసన తెలియజేయడానికి వెళితే చంద్రబాబుకు బీపీ ఎందుకు వస్తోంది ? అంత ఫ్రస్టేషన్ ఎందుకు చూపిస్తున్నారని ప్రశ్నించారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ జర్నలిస్టు, మాజీ ఎమ్మెల్సీ, నిత్యం ప్రజా గొంతుకై నిలిచే ప్రొ. నాగేశ్వర్ గారిపై దగ్గరుండి కేసులు పెట్టించడం దారుణం కాదా? అని అన్నారు. మొక్కజొన్న కనీస ధర రూ.2,400 అయితే ఈ ఏడాది రూ.1,400– రూ.1,600లు కూడా రాలేదని పేర్కొన్నారు. తీవ్రంగా నష్టపోతున్న నేపథ్యంలో గ్రామంలో కొంతమంది కాపు సామాజిక వర్గానికి చెందిన రైతులు తమ మొక్కజొన్న పంటను, తమకు సంబంధించిన రైతు గోడౌన్‌లో నిల్వచేసుకుంటే, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తన అనుచరులతో దాడులు చేయించారని ఆరోపించారు. ఆ రైతులపై అన్యాయంగా ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టించారని వెల్లడించారు. ప్రతిపక్షం గొంతు నొక్కి, పోలీసులను రాజకీయ ఆయుధంగా వాడుకుంటూ ఎంతకాలం పాలిస్తారని అన్నారు. ప్రభుత్వ అక్రమాలు, అణచివేతలు, కక్షసాధింపులపై తమ పోరాటం ఆగదని, ప్రజల పక్షాన వైఎస్సార్ కాంగ్రెస్ ఎప్పటికీ గళం విప్పుతూ ఉంటుందని, ప్రజలకు అండగా ఉంటుందని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

# మీడియా సంస్థలపై కేంద్రమంత్రి బండి పరువు నష్టం దావా

(మొదటి పేజీ తరువాయి)

కేసు ఫైల్ విడుదల చేశారు. అందులో శాటిలైట్ ఛానళ్లు, పలు యూట్యూబ్ ఛానళ్లు, ఎక్స్ అకౌంట్లు, ఇన్ స్టా గ్రామ్ అకౌంట్లపై పరువు నష్టం దావా దాఖలు చేశారు. 22 ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు, 50 ఎక్స్ ఖాతాలు, 99 ఇన్‌స్టాగ్రామ్‌లు, 45 యూట్యూబ్, వాటి లింకులపై ఆయన దావా వేశారు. ఇటీవల బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు నమోదు కావడంతో దానిపై మీడియా సంస్థలు పలు కథనాలు ప్రసారం చేసిన విషయం తెలిసిందే.

# కాంగ్రెస్‌ను మూసీలో కలపాలి: కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

కేబినెట్ మీటింగ్ లో ధాన్యంపై కనీసం చర్చ జరగలేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ మీటర్స్ పెడతామని తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోడీ తానా అంటే సిఎం రేవంత్ రెడ్డి తందానా అంటున్నారని ఎద్దేవా చేశారు. కొందరు ఓట్లు తీసేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని 'సర్' పై అందరు అలర్ట్ గా ఉండాలని సూచించారు. శనివారం, ఆదివారం వస్తే హైడ్రా వచ్చి పేదల ఇళ్లు కూల్చుతోందని, కాంగ్రెస్ ను మూసీలో కలపాలని మండిపడ్డారు. ప్రభుత్వంపై ప్రజలకు పీకల వరకు కోపం ఉందని కెటిఆర్ పేర్కొన్నారు.

# కార్మికులు, లారీల కొరత వల్లే ధాన్యం తరలింపు ఆలస్యమైంది : ఉత్తమ్

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తమ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని, 51 లక్షల టన్నుల ధాన్యం కొని రైతులకు చెల్లింపులు చేశామని, రెండు పంటలకు కలిపి వరి రైతులకు రూ.45 వేల కోట్లు చెల్లిస్తున్నామని తెలియజేశారు. బెంగాల్ కార్మికులు ఈ సారి ఓట్ల కోసం వెళ్లి తిరిగి రాలేదని, ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరించవద్దు అని తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఉత్తమ్ కుమార్ హెచ్చరించారు. వర్షాల వల్ల ధాన్యం తడిసినా అధికారులు కొనాల్సిందేనని, ఫీల్డ్ లో 21 కోట్ల గన్నీ బ్యాగులు ఉన్నాయని..కొరత లేదని అన్నారు. ఇసుక, సిమెంట్ రవాణా లారీలను వాడుకోవాలని అధికారులకు సూచించారు. రైసు మిల్లుల్లో తెలంగాణ ప్రజలు చాలా తక్కువగా పనిచేస్తున్నారని, రాష్ట్రంలో ఎక్కువగా బిహార్, బెంగాల్ కార్మికులు పనిచేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# 2022 నుంచి కొత్తగా మంజూరు కానీ ఆసరా పెన్షన్లు

- అర్హులైనా అందిరాని ఆసరా
- కాంగ్రెస్ ప్రభుత్వం పైనే అర్హుల ఆశలు

**మంథని నియోజక వర్గం, మే 25, ప్రజావాణి:** సంక్షేమ పథకాలు పేద బడుగు బలహీన వర్గాలకు ఎంతగానో ఉపకరిస్తున్నాయి. నాటి ఇందిరమ్మ కాలం నుంచి నేటి రేవంత్ రెడ్డి హయాం వరకు కొత్త కొత్త సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలకు తోడ్పాటును అందిస్తున్నాయి.

మంథని నియోజకవర్గంలో 2022 తర్వాత మంజూరు కానీ ఆసరా పెన్షన్

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆసరా పింఛను పథకం ప్రస్తుతం చేయూత పేరుతో కొనసాగుతోంది సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వృద్ధులు వితంతువులు దివ్యాంగులు చేనేత బీడీ కార్మికులకు ఈ పథకం ద్వారా ప్రతినెల నిర్దేశిత ఆర్థిక సహాయం అందుతుంది. రూ. 50 తో ప్రారంభమైన పెన్షన్లు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒక్కసారిగా రెండు వేల రూపాయలకు పెంచడం జరిగింది. టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రూ. 150 ఉన్న పెన్షన్ 2004 కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ పోరాటం ఫలితంగా రాజశేఖర్ రెడ్డి హయాంలో 200 కు చేరింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ ముఖ్యమంత్రి హయాంలో 2000 రూపాయలకు పెంచారు.

2022లో మంథని నియోజకవర్గంలో 3598 మందికి పెన్షన్లు మంజూరు

టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పరిపాలన కాలంలో 2022లో చివరిసారిగా పెన్షన్లు మంజూరు చేసింది. మంథని నియోజక వర్గంలో 9 మండలాల గాను 7852 మందికి పెన్షన్లు మంజూరు అయ్యాయి.






కాటారం 1075, మలహర్ 781, మహాదేవపూర్ 819, మహా ముత్తారం 715, పలిమల 208, మంథని మున్సిపల్ 419, మంథని మండలం 1567, రామగిరి 1245, కమాన్పూర్ 1023 మందికి పెన్షన్లు మంజూరు అయ్యాయి.

ప్రస్తుతం మండలానికి వెయ్యిమంది అర్హులు

కాంగ్రెస్ ప్రభుత్వం జూన్ రెండు నుంచి ఆసరా పెన్షన్ దరఖాస్తులు స్వీకరిస్తామని ప్రకటించడంతో అర్హుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఆదరించే వారు లేని వయోవృద్ధులు బ్రతుకు భారమై జీవితాలు ఎలా తీస్తున్నారు. ఈసారైనా తమకు ఆసరా పెన్షన్ అందుతుందనే ఆశలు అర్హుల్లో మొలకెత్తాయి. ఈనెల 24 శనివారం యాదాద్రి లో పర్యటించిన ముఖ్యమంత్రి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. కేబినెట్లో ఇందిరమ్మ ఇళ్ల గురించి కూలంకుషంగా చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. కానీ పెన్షనర్ల ప్రస్తావన రాకపోవడంతో ఆశావాహు లు నిరాశకు గురవుతున్నారు. ప్రస్తుతం మంథని నియోజకవర్గంలో మండలానికి వెయ్యి మంది చొప్పున చేయూత పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారు.

# మంథని ప్రాంత ప్రజల దరిచేరని దక్షిణ మధ్య రైల్వే లైన్

- సర్వేలతోనే సరిపెడుతున్న కేంద్ర ప్రభుత్వం
- యుద్ధ ప్రాతిపదికన రైల్వే నూతన మార్గం చేపట్టండి
- రామగుండం మణుగూరు రూట్ ను హైస్పీడ్ చేయండి
- మంథని విద్యార్థి యువత వ్యవస్థాపకులు కొండేల మారుతి

**మంథని నియోజకవర్గం, మే 25, ప్రజావాణి:** దశాబ్దాలు గా ఆశావాహులై ఎదురు చూస్తున్న రామగుండం -మణుగూరు, పెద్దపల్లి - మంథని రైల్వే నూతన నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని రైల్వే శాఖ అదికార యంత్రాంగానికి పంపిన వినతిపత్రంలో మంథని విద్యార్థి యువత వ్యవస్థాపకులు కొండేల మారుతి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే



యంత్రాంగం చేస్తున్న నిర్లక్ష్యం విభ్రాంతి కరమన్నారు. స్వర్గీయ పి వీ నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు పెద్దపల్లి /మంథని రైల్వే నిర్మాణానికి సర్వే జరిగి ఆచరణ ప్రక్రియకు సంసిద్ధమై ఎందుకో ముందుకు కదల లేదని విచారం వ్యక్తం చేశారు. మంథని పాత పెట్రోల్ బంక్ దగ్గర నాలుగు ప్లాట్ ఫాం ల తో కూడిన నిర్మాణ అవసరాలను ఆనాటి సర్వే లో విశదీకరించారన్నారు. తదనంతరం ప్రజావిన్నపాలు సౌలభ్యమైన ప్రయాణం దృష్టి.. ప్రధానంగా బొగ్గు రవాణా సరఫరా నేపథ్యంలో రామగుండం, మంథని ఎరియా ఓపెన్ కాస్ట్, తాడిచర్ల, భూపాలపల్లి, కొత్తగూడెం, ఇల్లెందు, మణుగూరుల ప్రాదేశిక బొగ్గు క్షేత్రాల నిక్షేపాలను రవాణా వ్యవహారం సులభ తరమౌతుందని నిపుణులు వెల్లడించినట్లు పేర్కొన్నారు. మంథని, కాలేశ్వరం, మేడారం, భద్రాచలం, లాంటి పుణ్య క్షేత్రాల సందర్శన కూడ ఈ మార్గం సుగమం చేస్తుందని పలువురి అభిమతం అన్నారు. అన్నింటికన్న మిన్నగా ముంబై వయా నిజామాబాద్ లను అనుసంధానంగా నిలుస్తుందన్నారు. విశిష్ట ప్రాధాన్యత సంతరించు కున్న ఈ నూతన రైల్వే మార్గాలను సత్వరమే పూర్తి చేయాలనీ ఈ లోగ సంబంధిత ప్రధాన రైల్వే స్టేషన్ ల నిర్మాణాలు ఈ మాసంలో శంకుస్థాపన చేయాలనీ కొండేల మారుతీ కోరారు.

ఎంపీ వంశీకృష్ణ సర్వ చూపాలి

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలంగాణ ఐటి పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబుతో సమన్వయం చేసుకొని మంథని ప్రాంతానికి రైల్వే లైన్ నిర్మాణానికి చొరవ చూపాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. రైల్వే లైన్ తో మారుమూల మంథని ప్రాంతం అభివృద్ధి బాటలో నడుస్తుందని ఈ ప్రాంత ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# బూర్గంపహాడ్ మండలం అదనపు SI గా V. రామమూర్తి...

**బూర్గంపహాడ్/మనప్రజావాణి/ ప్రతినిధి/మే 24,.** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం అదనపు ఎస్సైగా V. రామమూర్తి బదిలీ పై వచ్చారు. బూర్గంపహాడ్ లో ట్రైనింగ్ SI గా విధులు నిర్వహిస్తున్న దేవ్ సింగ్ అశ్వరావుపేటకు బదిలీపై వెళ్లారు. SI రామమూర్తి గతంలో ఇదే బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్లోASI గా 2014 నుండి 2018 వరకు విధులు నిర్వహించారుద



# 3వ రోజుకు చేరిన IKP,VOAల సమ్మె..



**బూర్గంపహాడ్ మండలం/మన ప్రజావాణి/మే24,.** బూర్గంపాడు మండల హెడ్ క్వార్టర్ లో మూడో రోజుకు చేరిన ఐకెపి వివోఏ ల సమ్మె. సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన వివో ఏల సంఘం అధ్యక్షురాలు నిర్మల మరియు కార్యదర్శి సక్రు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి వేడుకున్నారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న తమకు పనికి సమాన వేతనం ఇవ్వడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా సకాలంలో వేతనం అందించాలని, వేతనం 26,000 ఇవ్వాలని, డ్రెస్ కోడ్ ఇవ్వాలని, ఐడి కార్డులు మంజూరు చేయాలని, జీవితా, ఆరోగ్య భీమా ఇవ్వాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి వివోఏల సంఘం అధ్యక్షురాలు నిర్మల, కార్యదర్శి సక్రు, కోశాధికారి సావిత్రి మరియు మండలంలోని అన్ని పంచాయతీల విఓఏలు పాల్గొన్నారు

# శ్రీశైలం దేవస్తానం లోని అన్నప్రసాద వితరణ పరిశీలన

**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 24 (ప్రజావాణి):** పరిపాలనాంశాల పరిశీలనలో భాగంగా కార్యనిర్వహణాది . కారి శ్రీ యం. శ్రీనివాసరావు ఈ రోజు (24.05.2026) అన్నప్రసాద వితరణను పరిశీలించారు. ముందుగా అన్నప్రసాద వితరణ భవనం లోని విరాళాల సేకరణ కేంద్రాన్ని పరిశీలించారు. తరువాత అన్నప్రసాద వితరణ గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాలను స్వయంగా వడ్డించారు. అన్న ప్రసాదాలను స్వీకరిస్తున్న పలువురు భక్తులతో నేరుగా మాట్లాడుతూ అన్నప్రసాదాల వడ్డన, రుచి మొదలైన అంశాల గురించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారుపరిశీలనలో భాగంగా అధికారులతో మాట్లాడుతూ అన్నప్రసాదవితరణలో శివసేవకుల సేవలను విరివిగా వినియోగించుకోవాలన్నారు. అన్నప్రసాదాల వడ్డన తదితర అంశాలపై శివసేవకులకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా భక్తులతో మర్యాదగా మెలగాలన్నారు. ప్రతీహాలులో కూడా అన్నప్రసాదాల వడ్డన సజావుగా జరిగేటట్లు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలన్నారు. వండిన ప్రతీ వంటకం కూడా ప్రతీ భక్తుడికి చేరేవిధంగా పర్యవేక్షణ ఉండాలన్నారు. ప్రతీ హాలును కూడా సిబ్బంది ప్రత్యేకంగా నిరంతరం పర్యవేక్షిస్తుండాలన్నారు. అన్నప్రసాదవితరణలో వంటకాలను రుచికరంగా ఉండేవిధంగా అన్నీ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఎప్పటికప్పుడు తాజా కూరగాయలను మాత్రమే వాడుతుండాలన్నారు. అదేవిధంగా అన్నప్రసాదవితరణ వంటశాలలోనూ, ప్రసాదవితరణ చేసే హాలులలోనూ మరియు భవన ప్రాంగణములో శుచీ శుభ్రతపట్ల సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు.



## దాడికి గురైన శ్రీశైలం దేవస్థానం టీవీ రిపోర్టర్ చంద్రశేఖర్ శర్మ ని శ్రీశైలం దేవస్థానం ఆర్థికంగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని సిఐటియు నాయకులు కోరుతుంది



**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 24 (ప్రజావాణి):** శ్రీశైలం మండలం లో దాడికి గాయపడిన శ్రీశైల దేవస్థానం టీవీ రిపోర్టర్ చంద్రశేఖర్ శర్మ ని వారి గృహం నందు ఆదివారం రోజున .పరామర్శించిన సిఐటియు .శ్రీశైలం మండల అధ్యక్షులు. దర్శనం. నాగరాజు. సిఐటియు. నంద్యాల జిల్లా కమిటీ సభ్యులు .మునిపాటి చిన్న మారెన్న కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాడికి గాయపడిన శ్రీశైలం దేవస్థానం టీవీ రిపోర్టర్ చంద్రశేఖర్ శర్మ నీ ఆర్థికంగా ఆ కుటుంబాన్ని శ్రీశైల దేవస్థానం ఆదుకోవాలని కోరారు ఈమధ్య కాలంలో శ్రీశైలం దేవస్థానం పరిధిలో అనేక దాడులు జరుగుతున్నాయి అని దాడికి పాల్పడిన వ్యక్తులని కఠినంగా శిక్షించాలి వారు డిమాండ్ చేశారు . ఎన్నో రాష్ట్రాల నుంచి శ్రీశైలం శ్రీ మల్లికార్జున స్వామి అమ్మవారు లా దర్శనానికి వేలాది మంది భక్తులు వస్తుంటారు అని ఇలాంటి సంఘటనలు జరగటం వలన భక్తుల భయాందోళనలకు గురయ్యే అవకాశం ఉంది అని కావున ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత శ్రీశైల దేవస్థానం ఎండోమెంట్ వారికి ఎంతైనా ఉందని ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని కోరుచున్నాము

# బెజ్జంకిలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

**బెజ్జంకి, మే 24 (ప్రజావాణి):** సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు, శాసన మండలి సభ్యుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బెజ్జంకి అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారుఈ సందర్భంగా లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ, మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ బాధ్యతలు చేపట్టిన తర్వాత కాంగ్రెస్ పార్టీ వరుస విజయాలు సాధించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమన్వయం చేస్తూ అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా వారి నాయకత్వంలో



కాంగ్రెస్ పార్టీ విజయాన్ని కొనసాగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ ఆయురారోగ్యాలతో ఉండి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేని పోచయ్య, యూత్ ప్రెసిడెంట్ కర్రవుల సందీప్, తలారి వనిపల్లి సర్పంచ్ సురేష్, బేగంపేట్ ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, మాజీ టెంపుల్ చైర్మన్ జెల్ల ప్రభాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకటి రాములు, పులి సంతోష్ గౌడ్, కిసాన్ సెల్ రోడ్డ మల్లేశం, ఇస్కిళ్ల ఐలయ్య, డైరెక్టర్ బోనాల మల్లేశం, వార్డు సభ్యులు బోనగం రమేష్, బోయిని ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏచ్చు రాహుల్ జ్ఞాపకార్థం కూనవరం బస్టాండ్ సెంటర్లో చలివేంద్రం ప్రారంభం







**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం మే. 24.** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం కూనవరం గ్రామంలో హెచ్చు రాహుల్ జ్ఞాపకార్థం కూనవరం బస్టాండ్ లో చలివేంద్రం ప్రారంభం ప్రారంభించిన ఐటీడీఏ పీవో వేసవికాలంలో బాటసారిలకు ప్రయాణికులకు దాహార్తిని తీర్చడానికి ఉచితంగా మంచినీరు మజ్జిగ బస్టాండ్ వద్ద ఆదివారం నాడు స్థానిక బస్టాండ్ సమీపంలో శుభం నౌక్వాల్ చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఎండలు పెరిగిపోతున్నాయని ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో చలివేంద్రం ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా ఎచ్చు రవిని అభినందించారు. చలివేంద్రం బస్టాండ్ లో ప్రారంభించి దాతగా ముందుకు వచ్చిన ఎచ్చు రవి నీ పోలీస్ శాఖ ఓఎస్డి గౌతమ్ మీనా గారు ఎంతో అభినందించారు. ఈ కార్యక్రమంలోని ఐటిడిఎపిఓ పోలీస్ పోలీస్ శాఖ ఓఎస్డి కూనవరం మండల రెవిన్యూ అధికారి పిటి ఎంపీడీవో జగన్నాథం పంచాయతీ సెక్రెటరీ రాజాబాబు స్థానికులు నాచుపల్లి వెంకన్న గడ్డం నవీన్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ను మర్చిపోయిన అధికారులు.

**మన ప్రజావాణి. మంతిని ప్రతినిధి** మంతిని లోని ఎంపీడీవో ఆఫీస్ లో అంబేద్కర్ గారి ఫోటో లేకపోవడం చాలా బాధాకరం అందరి దేశ నాయకుల ఫోటోలు పెట్టి అంబేద్కర్ గారి ఫోటో పెట్టడం మర్చిపోయారా లేక కావాలనే పెట్టలేదా? అని దళిత నాయకులు అంటున్నారు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం పదవులు అనుభవించి అన్ని రకాలుగా అందలం ఎక్కి అంబేద్కర్ను మర్చిపోవడం విచారకరం భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి ఫోటో ప్రతి ప్రభుత్వ ఆఫీసులో ఉండాల్సింది పోయి అతనిని మర్చిపోవడం దారుణం కాబట్టి ఇప్పటికైనా అధికారులు ఆయన నాయకులైన ఆత్మ విమర్శ చేసుకొని ప్రతి ప్రభుత్వ ఆఫీసులో అంబేద్కర్ గారి ఫోటో పెట్టాలని దళిత నాయకులు అంటున్నారు



# నేర నియంత్రణల్లో సిసి కెమెరాల పాత్ర కీలకం

- ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి
- ఎస్సై తోట తిరుపతి



**బెజ్జంకి,మే24(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో సీసీ కెమెరాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై తోట తిరుపతి సూచించారు. ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, నిర్వహణపై ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని,నేరాల నియంత్రణతో పాటు,నేర నిరూపణలో కూడా సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. గ్రామాల్లో భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రజల సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు కొంకటి సురేష్, గ్రామస్తులు గుగ్గిళ్ల రాజేష్, దుగ్యాని మోహన్ పాల్గొన్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన బెజ్జంకి ఎస్సై తోట తిరుపతిని శాలువాతో సన్మానించారు.

సోమవారం,
మే 25, 2026
మన సమగ్ర
ప్రజావాణి
తెలుగు డైలీ



# వడదెబ్బతో వ్యక్తి మృతి.




**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి మే 24.**కమాన్ పూర్ మండల కేంద్రాలు చెందిన చిప్ప శ్రీనివాస్ 39 అనే వ్యక్తి వడదెబ్బతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శనివారం రోజున తను కళ్ళు తిరుగుతున్నాయని ఆరోగ్యం సరిగ్గా లేదని భార్య రజితకు తెలపడంతో ఆమె ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించింది. అనంతరం శనివారం మధ్యాహ్నం ఇంట్లో నుండి వెళ్లి పోవడం జరిగింది.దీంతో కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికినా దొరకలేదు. ఆదివారం ఉదయం ఇంటి ప్రక్కనే గల ఎవరూ లేని ఇంట్లో శవంగా మారి కనిపించాడు.ఎండ తీవ్రత వల్లనే మృతి చెందినట్లు పలువురు తెలిపారు.భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొట్టే ప్రసాద్ తెలిపారు.అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. నిరుపేద అయిన చిప్ప శ్రీనివాస్ కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయాన్ని అందించాలని సిద్ధిపల్లె సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్ కోరారు.

# తెలంగాణ పోలీస్ పేరు నిలపాలి.

- **డిసిపి.బి.రామ్ రెడ్డి.**



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి మే 24.**తెలంగాణ పోలీస్ పేరును అగ్ర స్థానంలో నిలపాలని పెద్దపల్లి జిల్లా డీసీపీ బి.రామ్ రెడ్డి అన్నారు.రామగుండం పోలీస్ కమిషనర్ రేట్ గోదావరి ఖని సబ్ డివిజన్ కమాన్ పూర్ పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుల్ గా పనిచేస్తున్న కూరపాటి శ్రీలత హర్యానా రాష్ట్రంలో ఈనెల 27 వరకు జరిగే మూడవ పోలీస్ జాతీయ యోగ స్పోర్ట్స్ మీట్ కు ఏపీకెయ్యారు.దీంతో ఆమెను డిసిపి బి రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసిపి మడత రమేష్,వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ.. కాలేశ్వరం జోన్ నుండి ఒకే ఒక్క అథ్లెట్ అయినా కూరపాటి శ్రీలత ఎంపికవడం మన కమిషనర్ రేటుకు గర్వకారణమని అన్నారు.జాతీయస్థాయిలో రాణించి పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆయన అన్నారు. అలాగే గతంలో సైబరాబాద్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి షీల్డ్ ను అందుకుంది.మళ్లీ జాతీయస్థాయి పోటీల్లో రాణించాలని ఆయన అన్నారు.

# దొంగతనాల నివారణకే వాహనాల తనిఖీలు

- **కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్.**




**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి మే 24.**దొంగతనాల నివారణకే వాహనాలను తనిఖీ చేయడం జరిగిందని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద అన్నారు.పెద్దపల్లి,మంథని ప్రధాన రహదారి కమాన్పూర్ క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం వేగో జామున నుండి ఉదయం 10 గంటల వరకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ ఆదేశాల మేరకు భారీ ఎత్తున వాహనాలను తనిఖీ చేశారు. ఆ దారి గుండా వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వాహనాల యొక్క డాక్యుమెంట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... ఇటీవలే వాహనాల దొంగతనం తీవ్రంగా ఉన్నదని వాటి నివారణ కొరకు ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి వాహనదారుడు తమ వాహనాల యొక్క డాక్యుమెంట్లను వెంట ఉంచుకోవాలని అన్నారు. నంబర్ ప్లేట్లను పూర్తిగా పెట్టుకోవాలని లేనియెడల జరిమానా విధించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ వాహనాల తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ మదనయ్య, చిందం మల్లయ్య,సందెల అశోక్,మొగిలి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**గరిడేపల్లి ప్రజావాణి 24:**గరిడేపల్లి మండలం గారకుంటతండ గ్రామానికి చెందిన ఆడోతు రైక అనే మహిళ గతకొద్ది రోజులుగా కిడ్నీ సమస్య కారణంగా బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బాణోతు అరుణ రమేష్ నాయక్ ఆదివారం గ్రామ పెద్దలు, యువకులతో కలిసి పరామర్శించారు. అనంతరం పండ్లు అందజేసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గరిడేపల్లి మాజీ సర్పంచ్ బాణోతు మంగతి సైదానాయక్, ఉప సర్పంచ్ గౌతమి సుధాకర్, గ్రామ పెద్దలు దీప్లానాయక్, డా.రవీందర్ నాయక్, వార్డు సభ్యులు సైదానాయక్, గ్రామస్తులు దేవేందర్, సర్దార్, రాజు, సర్ధార్, కరుణాకర్, వీర్లా, అశోక్, వీరునాయక్, నాగరాజు, వీరునాయక్, వీరేందర్, సతీష్, తదితరులు పాల్గొన్నారుద

# ప్రమాదపు అంచున ట్రాన్స్ఫార్మర్.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని లో పోస్ట్ ఆఫీస్ ముందు రోడ్డు పక్కకు ఉన్న ట్రాన్స్ఫార్మర్ ప్రమాదంగా ఉందని దాని ప్రక్కనుండి నడుచుకుంటూ వెళ్లే బాటసారులు అంటున్నారు ట్రాన్స్ఫార్మర్ పక్కనుండి వివిధ ఆఫీసులకు ఎంపిడి ఓ ఆఫీస్ కోర్టు రిజిస్ట్రేషన్ ఆఫీసులకు వెళ్లేవారు దాని ప్రక్కనుండే వెళ్తారు పశువులు గేదలు కూడా గడ్డి కోసం వచ్చి అక్కడే తింటాయి ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ ఉన్న కాంపౌండ్ కు తాళం కూడా వేయకుండా గేటు తీసి గాలికి వదిలేశారు పశువులు గడ్డి కోసం దాని లోపలికి వెళ్లి చనిపోయే ప్రమాదం ఉంది ఇంకా ఏదైనా ప్రమాదం జరగచ్చని బాటసారిలు అంటున్నారు కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి జాగ్రత్తగా తీసుకోవాలని అంటున్నారు

# పంట అవశేషాలను కాల్చవద్దని గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలి

- **డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**పంట అవశేషాలను కాల్చవద్దని గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పాల్గొన్నారు.డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ యాసంగి ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య కూడా విజయవంతంగా కొనుగోలు నిర్వహించిన పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది భారీ స్థాయిలో వరి దిగుబడి వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఇటీవల మంత్రివర్గం సన్‌ఫ్లవర్ పంట కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే చేయాలని అధికారులను ఆదేశించారు.ఖమ్మం జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని, అధికారులు సమర్థవంతంగా పనిచేశారని డిప్యూటీ సీఎం ప్రశంసించారు. ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు 1,23,560 మెట్రిక్ టన్నుల ధాన్యం రాగా, అందులో 1,12,922 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని తెలిపారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల్లో సుమారు 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే ఉందని, మరో 16 వేల టన్నుల వరకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు.






మిగిలిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.గతంలో రైతులకు ధాన్యం చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని, కానీ ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ పాలనలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గంటల వ్యవధి లోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.పట్టణాభివృద్ధిలో వాయు కాలుష్య నియంత్రణ కీలకమని, పంట అవశేషాలను పొలాల్లో కాల్చడం కూడా వాయు కాలుష్యానికి ప్రధాన కారణాల్లో ఒకటని డిప్యూటీ సీఎం తెలిపారు. దీనివల్ల కాలుష్యంతో పాటు పక్క పొలాలకు మంటలు వ్యాపించి ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని అన్నారు.ప్రతి గ్రామంలో పంట అవశేషాలను కాల్చకుండా టామ్‌టామ్ ద్వారా రాబోయే 15 నుంచి 30 రోజుల పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత కూడా ఎవరైనా పంట అవశేషాలను కాల్చేందుకు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయాలని సూచించారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ



మంత్రివర్గం సన్‌ఫ్లవర్ కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు. చివరి గింజ వరకు పంట కొనుగోలు జరిగేలా చూడాలని, వరి కొయ్యలను కాల్చకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపూర్ లో మహిళా సాధికారత-- బాలికల రక్షణపై అవగాహన కార్యక్రమం

**బెజ్జంకి, మే 24 (ప్రజావాణి):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలనా – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం మహిళా సాధికారత, బాలికల రక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని లక్ష్మీపూర్ సర్పంచ్ ముక్కిస కవిత – రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మహిళా సాధికారత కేంద్రం ఎలుకంటి పద్మ హాజరై మహిళలు, బాలికలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు."బాలికలను రక్షిద్దాం--బాలికలను చదివిద్దాం" అనే సందేశంతో మహిళల భద్రత,చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాల నివారణ, మహిళలకు అత్యవసర సమయాల్లో ఉపయోగపడే సఖి సెంటర్ –




181 సేవల గురించి వివరించారు.అలాగే "ఆడపిల్లను పుట్టనిద్దాం -- పెంచుదాం -- చదివిద్దాం" అంటూ బాలికల విద్య ప్రాధాన్యతను వివరించారు. బాల్య వివాహాల నిర్మూలనపై గ్రామ ప్రజలకు, మహిళలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో




గ్రామ పంచాయతీ కార్యదర్శి బాబు, అంగన్‌వాడీ టీచర్ వెంకటలక్ష్మి, వి.ఓ అధ్యక్షురాలు పర్వీనా, పెద్దిరెడ్డి లక్ష్మారెడ్డి, ముక్కిస రాజు, నల్లగొండ మొండయ్య, లింగాల శంకర్, ముక్కిస పద్మ, పాకాల యేశవ్వ, నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 10 11 తేదీల్లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

- **ములకలపల్లి రాములు పిలుపు**

**గరిడేపల్లి ప్రజావాణి మే 24 గరిడేపల్లి ( కీతవారిగూడెం )** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా మూడో మహాసభలు జూన్ 10 ,11 తేదీల్లో గరిడేపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు తెలిపారు ఈ మహాసభల జయప్రదానికి వ్యవసాయ కార్మికులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఆదివారం కితువారిగూడెంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి తుమ్మల సైదయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రానున్న



కాలంలో కూలీ భూమి ఉపాధి సంక్షేమ పథకాలు ఇంట్లో స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్ల సమస్యలపై పోరాటాలు నిర్వహించేందుకు గరిడేపల్లి మండల కేంద్రంలో రెండు రోజులు పాటు మహాసభలు జరుగుతాయని ఆయన తెలిపారు ఈ యొక్క మహాసభలకు జిల్లా వ్యాప్తంగా 600 మంది ప్రతినిధులు పాల్గొంటారని పదో తేదీన జరిగే బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా వేలాదిమంది వ్యవసాయ కూలీలు హాజరవుతున్నారని ఆయన తెలిపారు జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘం కూలీ భూమి పోరాటాలతో పాటు సామాజిక సమస్యలపై పనిచేస్తుందని ఉపాధి చట్ట రక్షణకు అనేక ఉద్యమాలు రూపొందిస్తుందని ఆయన తెలిపారు రెండు రోజులు పాటు జరిగే ఈ మహాసభకు ప్రజలందరు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ యొక్క సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకోబ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దోసపాటి భిక్షం యానాల సోమయ్య అంబటి బిక్షమయ్య బోయిల్లా అర్జున్ సైదులు శ్రీను సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ అసత్యపు ఆరోపణలు

- **కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్**

**మన సమగ్ర ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, మే 24:**అభివృద్ధికి మారుపేరు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అయితే, అక్రమ దందాలకు కేరాఫ్ అడ్రస్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపల్లి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలకు దిగుతున్నారని ఆయన మండిపడ్డారు.ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్లో మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్యపై చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పెద్దపల్లి నియోజకవర్గం అవినీతి, అక్రమాల అడ్డాగా మారిందని ఆరోపించారు. మట్టి, ఇసుక దందాలు విపరీతంగా పెరిగాయని, రైతుల నుంచి వడ్ల కొనుగోళ్ల సమయంలో తరుగు పేరుతో భారీగా దోపిడీ జరిగిందని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హయాంలో ప్రజా సమస్యలను పట్టించుకోకుండా అక్రమ వ్యవహారాలకు ప్రాధాన్యం ఇచ్చారని ఆరోపించారు.



బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన రోడ్లు, డ్రైనేజీలు నాణ్యత లేకుండా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రజా పాలనలో మున్సిపల్ కౌన్సిల్ ఏర్పడిన తర్వాత కేవలం రెండు నెలల్లోనే దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీల మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఉపశమనం కల్పించామని పేర్కొన్నారు. ప్రస్తుతం పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పారదర్శక పాలన అందిస్తున్నామని అన్నారు.ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు రైతు పక్షపాతిగా వ్యవహరిస్తున్నారని, వడ్ల కొనుగోళ్లు ప్రారంభమైన నాటి నుంచి ప్రతి కొనుగోలు కేంద్రాన్ని స్వయంగా సందర్శిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఎక్కడా కటింగ్స్ లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయని, మరో వారం రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని వెల్లడించారు. బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేయడం తప్ప అభివృద్ధిపై మాట్లాడే స్థితిలో లేరని విమర్శించిన సురేష్ గౌడ్.. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై బహిరంగ చర్చకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. దమ్ముంటే బీఆర్ఎస్ నాయకులు ప్రజల ముందుకు వచ్చి చర్చకు సిద్ధపడాలని సవాల్ విసిరారు. ఆధారాలు లేకుండా ఎమ్మెల్యే విజయరమణారావుపై, కాంగ్రెస్ నాయకులపై అసత్య ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పెద్దపల్లి పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలు కూడా వాస్తవాలను గుర్తిస్తున్నారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ కౌన్సిలర్లు,తూముల సుభాష్ భూతగడ్డ సంపత్ మంథని నర్సింగ్ గుజ్జుల కుమార్ జగదీష్ బొడ్డుపెల్లి శ్రీనివాస్ అమ్రేస్ నాదీమ్ మస్రత్ అస్లామ క్రాంతి దేవరాజ్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పంట అవశేషాల దహనంపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలి :

- డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- సన్‌ఫ్లవర్ కొనుగోళ్లకు వెంటనే ఏర్పాట్లు చేయాలి
- గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో ధాన్యం చెల్లింపులు
- మే చివరి నాటికి ధాన్యం కొనుగోళ్లు 100 శాతం పూర్తి చేయాలి : మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి
- ధాన్యం కొనుగోళ్లపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష






**మన సమగ్ర ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 24**పంట అవశేషాల దహనంపై గ్రామాల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.ఆదివారం ధాన్యం కొనుగోళ్లపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాద్‌లోని పౌరసరఫరాల సంస్థ కార్యాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ పాల్గొన్నారు. పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో పాటు జిల్లా, పోలీసు శాఖల అధికారులు పాల్గొన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, యాసంగి-2026 ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య విజయవంతంగా నిర్వహించిన పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని అభినందించారు. ఈ ఏడాది భారీ స్థాయిలో వరి దిగుబడి వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు కొనసాగుతున్నాయని తెలిపారు.

ఇటీవల మంత్రివర్గం సన్‌ఫ్లవర్ పంట కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని, అధికారులు సమర్థవంతంగా పనిచేస్తున్నారని డిప్యూటీ సీఎం ప్రశంసించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. గతంలో రైతులకు ధాన్యం చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండేవని, ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ పాలనలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పంట అవశేషాలను పొలాల్లో కాల్చకుండా రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. పంట అవశేషాల దహనం వల్ల వాయు కాలుష్యం పెరగడంతో పాటు అగ్ని ప్రమాదాల ప్రమాదం కూడా ఉంటుందని చెప్పారు. ప్రతి గ్రామంలో టామ్‌టామ్ ద్వారా వచ్చే 15 నుంచి 30 రోజుల పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అవగాహన కార్యక్రమాల అనంతరం కూడా పంట అవశేషాలను కాల్చితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయాలని సూచించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మే చివరి నాటికి ధాన్యం కొనుగోళ్లు 100 శాతం పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పౌరసరఫరాల శాఖ తరఫున అవసరమైన ఖర్చులను రీయింబర్స్‌మెంట్ చేస్తామని తెలిపారు. 100 శాతం పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేసిన డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి అండర్‌టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయాలని మంత్రి పేర్కొన్నారు.

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, సన్‌ఫ్లవర్ కొనుగోలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు. చివరి గింజ వరకు పంట కొనుగోలు జరిగేలా చూడాలని, వరి కొయ్యలను కాల్చకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా సహకార అధికారి శ్రీమాల, పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, జిల్లా మేనేజర్ శ్రీకాంత్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు సుం డి పెంట ఏపీ జెన్కోక్వార్టర్స్ లో చిరుత సంచారం



**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు మే 24 (ప్రజావాణి )** సుండి పెంటలోని ఏపీ జెన్కో క్వార్టర్స్ సమీపంలో ఆదివారం ఉదయం చిరుతపులి సంచారం కలకలం రేపింది. ఓ ఇంటి ముందు ఇనుప బాక్స్లో ఉన్న కోడిని తినేందుకు ప్రయత్నించింది. ఈ దృశ్యాన్ని స్థానికులు ఫోన్లలో చిత్రీకరించారు. శ్రీశైలం ప్రాజెక్టు శివారు ప్రాంతాల్లో తరచుగా చిరుతలు కనిపిస్తుండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. రాత్రివేళ, తెల్లవారుజామున ప్రజలు బయటకు వచ్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచించారు

## వివాదంతో సిర్పూర్(టి) బస్టాండ్ పనులకు బ్రేక్



**సిర్పూర్(టి), మే 24:** దశాబ్దాలుగా మండల ప్రజలు ఎదురుచూస్తున్న సిర్పూర్(టి) బస్టాండ్ నిర్మాణానికి తొలి అడుగులు పడుతున్న వేళ భూ యాజమాన్య వివాదం కొత్త మలుపు తీసుకుంది. తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటుకు అధికారులు ప్రారంభించిన పనులు స్థానిక మహిళ అభ్యంతరంతో నిలిచిపోయాయి. దీంతో బస్టాండ్ నిర్మాణంపై మరోసారి అనిశ్చితి నెలకొంది. మండల కేంద్రంలో సరైన బస్టాండ్ సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో బస్సుల కోసం రోడ్డుపై నిలబడాల్సి వస్తుండగా, వేసవిలో ఎండలో వేచిచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో అధికారులు ఇటీవల తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ రాజశేఖర్ సంబంధిత స్థలాన్ని పరిశీలించి పనులను ప్రారంభించారు. అయితే గ్రామానికి చెందిన గద్దల సుజాత ఆ భూమి తమ కుటుంబానికి చెందినదని పేర్కొంటూ అధికారులను అడ్డుకున్నారు. భూమికి సంబంధించిన పత్రాలు తమ వద్ద ఉన్నాయని, అనుమతి లేకుండా పనులు చేయడం సరైంది కాదని ఆమె వాదించారు. స్థానికంగా ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.

# ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణ ధ్యేయంగా తనిఖీలు..

- కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం'నిర్వహించారు.
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపిఎస్







**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,మే 24:**వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్,ఆదేశాల మేరకు,వికారాబాద్ డీఎస్పీ అంజయ్య పర్యవేక్షణలో,వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గరీబ్ నగర్ ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున భారీగా'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం'నిర్వహించారు. ప్రజల భద్రత మరియు శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా,ఈ తనిఖీలు తెల్లవారుజామున 5:00 గంటల నుండి ఉదయం 7:00 గంటల వరకు దాదాపు రెండు గంటల పాటు కొనసాగాయి. ఈ విస్తృత తనిఖీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి పోలీస్ శాఖ ప్రత్యేక వ్యూహాన్ని అమలు చేసింది. ఇందులో భాగంగా 9 కట్-ఆఫ్ పార్టీలు,5 సెర్చ్ పార్టీలు,5 లిఫ్టింగ్ పార్టీలతో పాటు,హోల్డింగ్ పాయింట్ వద్ద బలమైన బందోబస్తు ఏర్పాట్లను మోహరించారు. ఈ ఆపరేషన్‌లో 3 గురు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు,11 మంది సబ్-ఇన్‌స్పెక్టర్లు మరియు 100 మందికి పైగా పోలీస్ సిబ్బంది చురుగ్గా పాల్గొన్నారు. ఈ తనిఖీల్లో భాగంగా,గరీబ్ నగర్ ప్రాంతంలో సరైన పత్రాలు లేకుండా అనుమానాస్పదంగా తిరుగుతున్న 55 ద్విచక్ర వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. వాహన యజమానులు తమ వాహనాలకు సంబంధించిన అసలు పత్రాలను సమర్పించి,తదుపరి చట్టపరమైన ప్రక్రియల తర్వాతే వాహనాలను అప్పగిస్తామని పోలీసులు స్పష్టం చేశారు. అలాగే,ఈ తనిఖీల్లో అక్రమంగా నిల్వ ఉంచిన పెద్ద ఎత్తున మద్యం సీసాలు,నిషేధిత గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలను పర్యవేక్షించడంలో భాగంగా, అదే ప్రాంతంలో నివసిస్తున్న ఐదుగురు రౌడీషీటర్లను గుర్తించి హోల్డింగ్ పాయింట్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి,వారి ఆధార్ కార్డులను పరిశీలించి,(పాపిలాన్ డివైజ్)ద్వారా వారి వేలిముద్రలను సేకరించారు. ఈ సందర్భంగా వికారాబాద్ డీఎస్పీ అంజయ్య మాట్లాడుతూ ఎవరైనా అక్రమ కార్యకలాపాలకు పాల్పడినా,ప్రజల్లో భయాందోళనలు సృష్టించినా సహించేది లేదని,వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాల నియంత్రణ కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని, కాలనీల్లో ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించినా వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని వికారాబాద్ డీఎస్పీ అంజయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలో ప్రజల రక్షణ,భద్రత కొరకు ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## కూలి కుటుంబంలో విషాదం నింపిన వడదెబ్బ



**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రజావాణి మే 24:** సిర్పూర్ టీ మండలం పారిగాం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఏలేకర్ అశోక్ (40) వడదెబ్బకు గురై మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, అశోక్ శనివారం ఉదయం వ్యవసాయ పనుల కోసం పొలానికి వెళ్లాడు. మండుతున్న ఎండలో గంటల తరబడి కూలి పనులు చేసి సాయంత్రం ఇంటికి చేరుకున్న అనంతరం ఆయనకు తీవ్ర అస్వస్థత ఏర్పడింది. అధిక జ్వరం, నీరసం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స కోసం ప్రయత్నించినప్పటికీ పరిస్థితి విషమించి ఆయన కన్నుమూశాడు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆదివారం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. అశోక్ కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడని గ్రామస్థులు తెలిపారు. ఆయనకు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి మృతి చెందడంతో వారి పరిస్థితి దయనీయంగా మారింది.

## చిలాపూర్‌లో సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.20 వేల విరాళం



**బెజ్జంకి, మే 24 (ప్రజావాణి):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని చిలాపూర్ గ్రామంలో బెజ్జంకి ఎస్సై తోట తిరుపతి గ్రామాన్ని సందర్శించారు. ఇటీవల గ్రామంలో జరిగిన దొంగతనం కేసులో నిందితులను వెంటనే గుర్తించి పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. గ్రామంలో భద్రతా చర్యల్లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్థులు ఇటీవల విరాళాలు సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కొప్పరపు రామచంద్రారెడ్డి (కపిల్ చిట్స్ ఎండీ) రూ. 20,000లను బెజ్జంకి ఎస్సై చేతుల మీదుగా ఈవ్స్ ట్రెజరర్ నరెడ్ల సత్తయ్యకు అందజేశారు. గ్రామంలో జరిగిన దొంగతనం ఘటనపై వెంటనే స్పందించి నిందితులను పట్టుకుని రిమాండ్‌కు తరలించినందుకు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో బెజ్జంకి ఎస్సై తోట తిరుపతిని ఘనంగా సన్మానించారు.

# మంథని యువ పారిశ్రామికవేత్త శ్రావణ్ రెడ్డి సంచలనం

- మంథని నుంచి టీజీ 20 వరకు శ్రావణ్ రెడ్డి విజయ గాథ



**మంథని నియోజక వర్గం, మే 24, ప్రజావాణి:**మంథని గడ్డకు చెందిన యువ పారిశ్రామికవేత్త ముస్కుల శ్రావణ్ రెడ్డి క్రీడా రంగంలోకి అడుగుపెట్టి మరో మైలురాయి సాధించారు. దివంగత కాంగ్రెస్ నాయకుడు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కుల నారాయణ రెడ్డి కుమారుడైన ఆయన, సాధారణ కుటుంబం నుంచి స్వయంకృషితో ఎదిగి వ్యాపార రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. రియల్ ఎస్టేట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, టెక్నాలజీ రంగాల్లో ఎం ఎన్ ఆర్ గ్రూప్, లెవనోర్ సంస్థల ద్వారా వేగంగా ఎదుగుతూ అనేక మందికి ఉపాధి కల్పించారు. ఇప్పుడు అదే దూకుడు క్రీడా రంగంలోనూ చూపిస్తున్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ తరహాలో తెలంగాణ క్రికెట్‌కు కొత్త ఊపు తీసుకురావాలనే లక్ష్యంతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రారంభమవుతున్న "టి జి 20 లీగ్"లో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. జూన్ 20 నుంచి ప్రారంభమయ్యే ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌కు సంబంధించి జరిగిన ఫ్రాంచైజీ బిడ్డింగ్‌లో రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖ వ్యాపారవేత్తల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఈ పోటీలో ముస్కుల శ్రావణ్ రెడ్డి తన వ్యూహాత్మక ఆలోచనతో ఒక ఫ్రాంచైజీని దక్కించుకుని అందరి దృష్టిని ఆకర్షించారు. వ్యాపార రంగంలోనే కాకుండా, క్రీడల ద్వారా యువతకు అవకాశాలు కల్పించాలనే ఆయన సంకల్పం ఇప్పుడు కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. మొత్తంగా, మంథని ప్రాంతానికి చెందిన యువ పారిశ్రామికవేత్తగా ఆయన సాధించిన ఈ విజయంతో స్థానిక యువతలో ఆత్మవిశ్వాసం పెరుగుతుండగా, తెలంగాణ క్రికెట్ రంగానికి కూడా ఇది ఒక కొత్త దిశగా భావిస్తున్నారు.

## శాయంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు



**ప్రజావాణి శాయంపేట :**సామాజిక న్యాయం పేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల కోసం కష్టపడి పని చేస్తున్న నాయకులు మహేష్ కుమార్ గౌడ్ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని కేకు కోసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ ద్వారా ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ పార్టీలో వర్కింగ్ ప్రెసిడెంట్ గా సేవలందించి పార్టీ బలోపేతానికి కీలక పాత్ర పోషించారన్నారు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికై అనంతరం టి పి సి సి అధ్యక్షుడిగా ప్రజా సమస్యలపై ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారన్నారు ఆత్మ గౌరవ స్థానాన్ని రాజకీయ వేదికపై వినిపిస్తూ సామాజిక సాధనే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఎనలేని కృషి చేస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పోలేపల్లి శ్రీనివాసరెడ్డి మారెపల్లి రవీందర్ పత్తిపాక సర్పంచ్ గజ్జి ఐలయ్య చిందం రవి వైనాల కుమారస్వామి. నిమ్మల రమేష్ ,బోనపల్లి రఘుపతి రెడ్డి,మారపల్లివరదరాజు, కట్టయ్య మస్కే కుమారస్వామి పల్లెబోయిన రాజుతదితరులు పాల్గొన్నారు

# అడవిదేవులపల్లిలో వైభవంగా ప్రారంభమైన 'మహిషాసురమర్ధిని' దుర్గమ్మ అమ్మవారి జాతర!




**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం మే 24** అడవిదేవులపల్లి మండల కేంద్రంలో కొలువై ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మహిషాసురమర్ధిని అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాలు ఈరోజు నుండి అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. నేటి నుంచి వారం రోజుల పాటు ఈ జాతర ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, కోలాహలంగా సాగనున్నాయి. భక్తులతో కిక్కిరిసిన ఆలయ పరిసరాలు జాతర ప్రారంభం కావడంతో అడవిదేవులపల్లి మండలంతో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లా, పక్కనే ఉన్న గుంటూరు జిల్లాల నుండి సైతం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకోవడానికి భక్తులు తెల్లవారుజాము నుంచే క్యూలైన్లలో వేచి ఉన్నారు. వారం రోజుల పాటు ప్రత్యేక పూజలు ఈ వారం రోజుల పాటు అమ్మవారికి ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, అలంకారాలు, హోమాలు మరియు రథోత్సవం నిర్వహించనున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా:తాగునీటి సదుపాయం క్యూలైన్ల నిర్వహణప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు శాంతిభద్రతల పరిరక్షణకు భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. గమనిక: జాతర ముగిసే వరకు ప్రతిరోజు సాయంత్రం భక్తుల కోసం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు కూడా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. భక్తులందరూ భారీగా తరలివచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు

సోమవారం, మే 25, 2026

మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ

6

# పంట అవశేషాలను కాల్చవద్దని గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలి

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- మే చివరి నాటికి ధాన్యం కొనుగోళ్లు వంద శాతం పూర్తి చేయాలి.
- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి
- సన్‌ఫ్లవర్ కొనుగోళ్లకు వెంటనే ఏర్పాట్లు చేయాలి









**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (మే 24):** పంట అవశేషాలను కాల్చకుండా ప్రతి గ్రామంలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ పాల్గొన్నారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ యాసంగి ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య కూడా సమర్థవంతంగా నిర్వహించిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది భారీ స్థాయిలో వరి దిగుబడి వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని తెలిపారు ఇటీవల మంత్రివర్గం సన్‌ఫ్లవర్ పంట కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో రైతులకు ధాన్యం చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని, ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ పాలనలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. పట్టణాభివృద్ధిలో వాయు కాలుష్య నియంత్రణ అత్యంత కీలకమని, పంట అవశేషాలను పొలాల్లో కాల్చడం వాయు కాలుష్యానికి ప్రధాన కారణాల్లో ఒకటిగా మారిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. దీనివల్ల కాలుష్యంతో పాటు పక్క పొలాలకు మంటలు వ్యాపించి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు.ప్రతి గ్రామంలో టామ్‌టామ్ ద్వారా రాబోయే 15 నుంచి 30 రోజుల పాటు పంట అవశేషాలను కాల్చవద్దని విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత కూడా ఎవరైనా పంట అవశేషాలను కాల్చేందుకు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయాలని సూచించారు.మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ మే చివరి నాటికి ధాన్యం కొనుగోళ్లు వంద శాతం పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హమాలీలు, రవాణా వంటి సమస్యల పరిష్కారానికి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వంద శాతం పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేసిన డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి అండర్‌టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయాలని అన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మంత్రివర్గం సన్‌ఫ్లవర్ కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు. చివరి గింజ వరకు పంట కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, వరి కొయ్యలను కాల్చకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు వేచి ఉండే పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మహిళా సంక్షేమ వారోత్సవాలను సజావుగా నిర్వహించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫిడెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, డిసిఓ శ్రీనివాస్ , డిసిఎస్ఓ ప్రేమ్ కుమార్, మెప్మా పీడీ రాజేష్, ఆర్టీసీ డిఎం, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధూప దీప నైవేద్య పథకంలోకి నూతన ఆలయాలు

- మంత్రి శ్రీధర్ బాబు,సర్పంచ్ చిందం మహేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు.




**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి మే 24:**తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో,స్థానిక సర్పంచ్ చిందం మహేష్ ప్రత్యేక కృషితో రామగిరి మండలంలోని పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పలు దేవాలయాలు ధూప దీప నైవేద్య పథకానికి ఎంపికయ్యాయి.గ్రామ పరిధిలోని వకీల్ పల్లి ప్లాట్ అభయాంజనేయ స్వామి దేవాలయం మరియు పన్నూర్ శ్రీ శివశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయాలను ఈ పథకంలో చేర్చడం పట్ల అర్చకులు, భక్తులు,గ్రామ ప్రజలు మంత్రి శ్రీధర్ బాబు,సర్పంచ్ చిందం మహేష్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ పథకం అమలులో భాగంగా ఎండోమెంట్ శాఖ ప్రత్యేక అధికారి రాజబాబు ఆదివారం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఆలయాలను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఆలయాలలో ధూప,దీప, నైవేద్య కార్యక్రమాలు సక్రమంగా జరుగుతున్నాయా అనే అంశాలను పరిశీలించి, ఆలయాల స్థితిగతులు, అర్చకుల వివరాలను సేకరించారు.ఈ కార్యక్రమంలో ధూప దీప నైవేద్య పథకం జిల్లా అధ్యక్షుడు తిరునహరి శ్రీనివాసాచార్యులు,జిల్లా ఉపాధ్యక్షుడు కోటగడ్డల శివచందర్ శర్మ,మండల అధ్యక్షుడు సంతోష్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి




**మన సమగ్ర ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 24**ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చర్లపల్లి సురేష్ గౌడ్ తల్లి చర్లపల్లి పుష్పలత ఇటీవల మరణించడంతో, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పుష్పలత చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీ చైర్మన్ అల్లా శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, నాయకులు పత్తి సమ్మిరెడ్డి, రౌతు జలపతి, వంగ రమణారెడ్డి, మారెల్లి రవీందర్, కోమల్ రెడ్డి, దొడ్డిపల్లి కుమార్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి సన్‌ఫ్లవర్ కొనుగోలు ప్రారంభం



**బెజ్జంకి, మే 24(ప్రజావాణి):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన సన్‌ఫ్లవర్ కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.సన్‌ఫ్లవర్ కొనుగోలు విషయంలో కొంత ఆలస్యం జరిగినప్పటికీ, తిరిగి రేపటి నుంచి కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కానుందని మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ తెలిపారు.బెజ్జంకి మండలంలోని, ఆయా గ్రామాల రైతులందరూ తమ సన్‌ఫ్లవర్ దిగుబడులను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించుకోవాలని సూచించారు.

## డ్రా పద్ధతిలో ఎండపల్లి మండల మెడికల్ షాప్స్ యూనియన్ ఎన్నిక

- అధ్యక్షుడిగా వైద్య సతీష్, కార్యదర్శిగా సంద కన్నయ్య



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి మే 24 (ప్రజావాణి):**జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల మెడికల్ షాప్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని డ్రా పద్ధతి ద్వారా ఆదివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పరిధిలోని మెడికల్ షాప్స్ నిర్వాహకులు సమక్షంలో ఈ ఎన్నికల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, ఇష్టపూర్వకంగా ముగిసింది. సుమారు 99 శాతం మంది యూనియన్ సభ్యుల మద్దతుతో అధ్యక్షులుగా వైద్య సతీష్, ప్రధాన కార్యదర్శిగా సంద కన్నయ్యలు నియామకమయ్యారు. ఈ నూతన కార్యవర్గం రాబోయే రెండేళ్ల పాటు యూనియన్ బాధ్యతల్లో కొనసాగేలా సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు సతీష్, కన్నయ్యలు మాట్లాడుతూ... తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన యూనియన్ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవలి కాలంలో మెడికల్ షాప్స్ నిర్వాహకులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం, వారి హక్కుల కోసం ఎల్లప్పుడూ ముందుండి పోరాడతామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. అనంతరం యూనియన్ సభ్యులందరూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చిన్నప్పటి నుండే నైతిక విలువలతో పిల్లలను తీర్చిదిద్దేది గురువులే

- ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**బెజ్జంకి, మే 24(ప్రజావాణి):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని సత్యార్జున గార్డెన్‌లో 2003-04 విద్యా సంవత్సరానికి చెందిన గీత ఆశ్రమ పాఠశాల 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పూర్వ విద్యార్థులు స్వీయ పరిచయాలు చేసుకొని చిన్ననాటి మధురస్మృతులను గుర్తు చేసుకుంటూ ఆత్మీయతను పంచుకున్నారు.ఆటపాటలు, వినోద కార్యక్రమాలతో సభ ఆహ్లాదకరంగా సాగింది.అనంతరం ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలను చిన్నప్పటి నుంచే నైతిక విలువలతో తీర్చిదిద్దాలని, తద్వారా కుటుంబంతో పాటు సమాజం కూడా స్థిరంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు సహపంక్తి భోజనం నిర్వహించారు.
అనంతరం విద్యార్థులు తమ గురువులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేసి,కార్యక్రమం ముగింపులో గ్రూప్ ఫోటోలు దిగుతూ పాత జ్ఞాపకాలను పరస్పరం పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు నిమ్మ కిరణ్‌రెడ్డి, కేడిక శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మడిపల్లి అగ్నిప్రమాద బాధిత గౌడ కుటుంబాలను వెంటనే ఆదుకోవాలి

- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి





**జమ్మికుంట మే 24 (ప్రజావాణి):**జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఈతవనం తాటివనం పూర్తిగా దగ్ధమై గౌడ సోదరులు తీవ్రంగా నష్టపోయిన ఘటనపై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారుఈ సందర్భంగా బాధిత కుటుంబాలతో మాట్లాడిన ఎమ్మెల్యే, జరిగిన నష్టంపై ఆవేదన వ్యక్తం చేశారుఅగ్నిప్రమాదం కారణంగా జీవనాధారం కోల్పోయిన గౌడ కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అన్నారుబాధితులకు తక్షణ నష్టపరిహారం అందించాలంటూ జిల్లా అదనపు కలెక్టర్ తో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని వివరించారు అలాగే ఎక్సైజ్ సీఐ తో కూడా మాట్లాడి సంబంధిత శాఖల ద్వారా బాధిత కుటుంబాలకు వెంటనే సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారుప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి గౌడ సోదరులకు తగిన ఆర్థిక సహాయం అందించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని, వారికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు

## ఆర్థిక సహాయం అందజేత

- బీఆర్ఎస్ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ



**ప్రజావాణి మిర్యాలగూడ మే 24:**మిర్యాలగూడ మండలం తక్కెల్లపాడు తండాకు చెందిన పానుగోతు ప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందిన అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మిర్యాలగూడ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ ఆయనను స్వగృహంలో పరామర్శించారు ప్రసాద్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదం వల్ల కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మానవతా దృక్పథంతో రూ.15,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ సందర్భంగా నల్లమోతు సిద్ధార్థ మాట్లాడుతూప్రజలకు కష్టసమయంలో అండగా ఉండటం తన బాధ్యత అని, అవసరమైన ప్రతి సందర్భంలో ప్రజల పక్షాన నిలుస్తానని తెలిపారు ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం అందించిన నల్లమోతు సిద్ధార్థ ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు వారి వెంట చౌగాని బిక్షం గౌడ్, ధనావత్ బాలాజీ నాయక్, పానుగోతూ ఈశ్వర్ నాయక్, కిషన్ నాయక్ , ఎం.డి. షోయబ్ ఖాన్, బోడ నాయక్, శంకర్ నాయక్, నాగేష్ ,సైదా పటేల్, సిహెచ్ రాంబాబు ,పి నగేష్ ,సైదులు, దీప్లా యశ్వంత్,తదితరులు ఉన్నారు.

# పలాస డివిజన్లో మొక్కలు నాటితే భావితరాలకు మేలు జరుగుతుంది..

- మొక్కలు నాటడం వల్ల పర్యావరణానికి, మంచి ఫలితాలు వస్తాయి.
- సామాజిక అబివృద్ధి అధికారి చెన్నూరు .మల్లేశ్వర రావు



**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస డివిజనల్ లో మొక్కలు నాటితే మానవ ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. ఇవి ప్రకృతిని పరిరక్షించడమే కాకుండా, మన జీవితాన్ని ఆరోగ్యంగా మరియు ఆనందంగా మారుస్తాయనీ సామాజిక అబివృద్ధి అధికారి చెన్నూరు.మల్లేశ్వర రావు అన్నారు. మొక్కలు నాటడం వల్ల కలిగే ప్రధాన ప్రయోజనాలు స్వచ్ఛమైన గాలి, మొక్కలు కార్బన్ డయాక్సైడ్‌ను పీల్చుకొని, మనకు ప్రాణాధారమైన ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి.నీడ, ఆహ్లాదం: వేసవిలో ఎండ తీవ్రతను తగ్గించి, చల్లని నీడనిస్తాయి. పక్షులకు ఆవాసాన్ని కల్పిస్తాయి.ఒత్తిడి తగ్గింపు: మొక్కలు, ప్రకృతి మధ్య గడపడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది మరియు ఒత్తిడి తగ్గుతుంది.వర్షాలు, భూగర్భ జలాలు: చెట్లు సమృద్ధిగా వర్షాలు పడటానికి సహాయపడతాయి. వాటి వేర్లు భూమిని పట్టి ఉంచడం ద్వారా నీటిని ఇంకిపోయేలా చేసి, భూగర్భ జలాలు పెరిగేలా చేస్తాయి.ఆరోగ్యకరమైన ఆహారం: పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు వంటి మొక్కలను నాటుకోవడం ద్వారా స్వచ్ఛమైన, పోషకాహారం అందుతుంది.వాస్తు ప్రయోజనాలు: వాస్తు శాస్త్రం ప్రకారం, సరైన దిశలో మొక్కలను నాటడం వల్ల ఇంట్లో ప్రతికూలతలు తొలగిపోయి, సానుకూల శక్తి మరియు సిరిసంపదలు వెల్లివిరుస్తాయని నమ్ముతారు.మొక్క వేరు వ్యవస్థ పూర్తిగా మట్టితో కప్పబడేలా చిన్న గుంటను తవ్వి మొక్కను ఉంచాలనీ. అన్నారు.మొక్క స్థిరంగా ఉండేలా చుట్టూ మట్టిని వేసి మెల్లగా నొక్కాలి.నాటిన వెంటనే దానికి పుష్కలంగా నీరు పోయాలి.అందరూ మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణ కోసం నిత్యం ఉద్యమాలు చేయలేని అన్నారు..

# కోపాకుల చెరువును మింగేస్తున్న మట్టి రాబందులు!

- ఇరిగేషన్ అనుమతుల ముసుగులో యథేచ్ఛగా దందా
- మైనింగ్ రూల్స్ గాల్లోకి.. కళ్లప్పగించి చూస్తున్న అధికారులు
- చెరువు ఉనికి కోల్పోతే రైతుల బతుకులు బస్తాండే..
- చర్యలు తీసుకోకుంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటాం మూడు రమేష్ హెచ్చరిక



**చెన్నారావుపేట మే 24ప్రజావాణి :**మండల పరిధిలోని కోపాకుల చెరువు ఇప్పుడు మట్టి మాఫియాకు కామధేనువుగా మారింది. రాత్రింబవళ్లు తేడా లేకుండా చెరువు గర్భాన్ని హిటాచీలతో తవ్వేస్తూ, వందలాది టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామానికి జీవనాడి లాంటి చెరువు కళ్లముందే గుల్లవుతున్నా.. రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్, పోలీస్ అధికారులు కన్నెత్తి చూడకపోవడం వెనుక పెద్ద ఎత్తున మామూళ్ల పంపిణీ జరిగిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.?అనుమతుల ముసుగులో దోపిడీ! మాకు ఇరిగేషన్ శాఖ అనుమతులు ఉన్నాయి అంటూ కొందరు వ్యక్తులు యథేచ్ఛగా ఈ అక్రమ దందాను కొనసాగిస్తున్నారు. అసలు ఇరిగేషన్ శాఖ నిజంగానే అనుమతులు ఇచ్చిందా? ఇస్తే ఏ పరిమితి మేరకు ఇచ్చింది? మైనింగ్ శాఖ (Department of Mines and Geology) నుంచి కచ్చితంగా ఉండాల్సిన ట్రాన్సిట్ పర్మిట్ వీళ్ల దగ్గర ఉందా? లేదా? అనే ప్రశ్నలకు సమాధానం ఇచ్చే నాథుడే కరువయ్యాడు. వాణిజ్య ప్రయోజనాల కోసం, చెరువు ఉనికిని పణంగా పెట్టి మట్టిని అమ్ముకుంటున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదంలో భూగర్భ జలాలు..

నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ తవ్వకాల వల్ల చెరువు నిర్మాణం పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉంది. రాబోయే రోజుల్లో రైతులకు సాగునీటి సమస్యలు తలెత్తడమే కాకుండా, భూగర్భ జలాలు అడుగంటిపోయి తాగునీటికి కూడా అల్లాడాల్సిన పరిస్థితి వస్తుందని గ్రామస్థులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.ఈ అక్రమ తవ్వకాలపై అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. Mines and Minerals Act-1957, Environment Protection Act-1986 నిబంధనలను ఇక్కడ పూర్తిగా గాల్లోకి దీపాల్లా వదిలేశారు. అధికారులు స్పందించి తక్షణమే తవ్వకాలను నిలిపివేయాలి. అసలు అనుమతులు ఉంటే వాటి వివరాలను ప్రజల ముందు ఉంచాలి. లేనిపక్షంలో గ్రామ ప్రజలందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం మూడు రమేష్ విజ్ఞప్తి చేస్తూ హెచ్చరించారు.

# ఘనంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి డిసిసి అధ్యక్షులు కైలాష్

- గడ్డం పురుషోత్తం రెడ్డి



**ప్రజావాణి మిర్యాలగూడ మే 24:**మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమం అనంతరం మైసమ్మ తల్లి పండుగ వేడుకలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలో కలిసి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టి పి సి సిఅధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి, మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు ఆయన నిబద్ధత, నాయకత్వ పటిమ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని పేర్కొన్నారు నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఈ ప్రభుత్వంలో ఆయన పాత్ర ఎంతో కీలకమని చెప్పారు భగవంతుడు మహేష్ కుమార్ గౌడ్‌కు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మరిన్ని విజయాలు సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలు, మాజీ జెడ్పిటిసి పుల్లెల సైదులు, మర్రి ఇలియాజ్, రేగటి రవీందర్ రెడ్డి, రావు ఎల్లారెడ్డి, వినయ్ సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, వివిధ విభాగాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు...

# పలాస జంట పట్టణాల్లో గ్యాస్ బండలు అమ్మకాల్లో ఆర్థిక అవినీతి చోటు చేసుకుంది..

- నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ సిలిండర్ బ్లాక్ మార్కెట్ లో అమ్మకాలు చేస్తున్నారు..
- ఆయా గ్యాస్ గోదాములు వద్ద ఎందుకు అక్రం గ్యాస్ సిలిండర్ అమ్మకాలు జరుగుతున్నాయి ..
- సామాన్య మధ్యతరగతి వర్గాల అవసరాన్ని ఆసరాగా చేసుకొని గ్యాస్ ఏజెన్సీలు తమ జేబులకు మేలు చేస్తున్నారు.
- అధికారులు చోద్యం చూస్తు న్నారు..










**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస జంట పట్టణాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు భారీగా పెరిగాయని వినియోగదారులు వాపోతున్నారు. యుద్ధం పేరుతో భారీ ఎత్తున గ్యాస్ సిలిండర్ ధర పెంచారు. అలాగే వినియోగ దారులు కు అవసరమైనా గ్యాస్ సిలిండర్ సరఫరా చేయడం లేదని పలువురు పేర్కొంటున్నారు.పలాస జంట పట్టణాల్లో నల్ల బజారులో గ్యాస్ బండలు అమ్మకాల్లో భారీ అవునీతి జరుగుతుంది..ఐ ..ఓటీపీ ఇంటిగ్యాస్ మూడు వేలు రూపాయలు..,వాణిజ్య గ్యాస్ సిలిండర్ నాలుగు వేలు దాటింది ..అమెరికా ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ పై యుద్ధము వలన పలాస జంట పట్టణాల్లో నీ వంట గ్యాస్ ధరలు పెంచేసి వంటఇంట్లో అర్థిక మంటలు రేపారు.. యుద్ధము పేరుతో పలాస జంట పట్టణాల్లో గ్యాస్ ఏజెన్సీలు వినియగదారులని నిలువునా దోపిడీ చేస్తున్నారని బాదితులు బోరు మంటున్నారు.నిజానికి గ్యాస్ సిలిండర్ డెలివరీ అలాగే ధరలు పై అధికారులు మౌనము వల్ల గ్యాస్ ఏజెన్సీలు వారు ఇస్తాను సారంగా గ్యాస్ సిలిండర్ ధరలు అమ్మకాలు చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు. యుద్ధము వచ్చిన నుంచి ఇక్కడ పలాస గ్యాస్ ఏజెన్సీలు వినియగదారులను అక్రం దోపిడి చేస్తున్నా అధికారులు జోక్యం చేసుకోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు. నచ్చిన వారికి సరస మైన ధరకు గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తూ సామాన్య మధ్యతరగతి వర్గాలపై గ్యాస్ సిలిండర్ ధర నల్ల బజారులో భారీగా అమ్ముతున్న అధికారులు మౌనము వ్యక్తం చేస్తున్నారు.భారత గ్యాస్ ఏజెన్సీతో ఇబ్బందులు పడుతున్నాము..గ్యాస్ గోదాముకు రావద్దు ..

సిలిండర్ సరఫరా చేసేది లేదు.. అని బోర్డు పెట్టారు

బోర్డు కు వ్యతిరేకంగా భారత గ్యాస్ ఏజెన్సీలో అక్రం గ్యాస్ సిలిండర్ అమ్మకాలు చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు..ఎప్పుడూ చూసిన కాశీబుగ్గ లోని భారత్. గ్యాస్ ఏజెన్సీ గోదాము వద్ద వందలు వరకు వినియోగదారులు గ్యాస్ కోసము పడిగాపులు కాస్తున్నారు.పల్లెలకు రాని భారత్ గ్యాస్, డోర్ డెలివరీ ఇవ్వకుండా వినియోగదారులను రోడ్డు మీదకు నెట్టారనీ వారు ఆగ్రహము వ్యక్తం చేస్తున్నారు

జిల్లా అధికారులు జోక్యం చేసుకొని పలాస జంట పట్టణాల్లో గ్యాస్ సిలిండర్ అమ్మకాల్లో అధిక ధరలు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు..

## ఆధ్యాత్మికత భావం ! అధిక జ్యేష్ఠమాసం !!



**రాయికల్; మే 24 (ప్రజావాణి)ద:**ఆధ్యాత్మికత భావం పెంపోదించేమాసం అధిక జ్యేష్టమాసమని జగిత్యాల జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మోతె ఉమాకాంత్ అన్నారు.అధిక జ్యేష్ఠ మాసము సందర్భంగా రాయికల్ పట్టణంలోని పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజ లో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,సకల శుభాలు కలిగించే ఈ పురుషోత్తమ మాసం లో పూజల నిర్వహణ సౌభాగ్యాలను చేకూరుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అర్చకులు కొండపలకల రాజేందర్ శర్మ,మోత్కూరి శ్రీనివాస్ శర్మ, పురాణం రవీందర్,గుండు రామకృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# జ్ఞాపకాల తోటలో స్నేహ గీతం

- పూర్వ విద్యార్థుల ఆత్మయ సమ్మేళనం




**రాయికల్; మే 24 (ప్రజావాణి) :**రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో 2005-06 పదవతరగతి బ్యాచ్ విద్యార్థులు రెండు దశాబ్దాల కాలం తర్వాత ఆదివారం రాయికల్ పట్టణంలోని శివాజీ రెడ్డి గార్డెన్స్ లో కలుసుకున్నారు. తమ పాఠశాల జ్ఞాపకాలను పంచుకున్నారు. ఆనాడు తమకు వివిధ సబ్జెక్టులను బోధించిన ఉపాధ్యాయులు టి. అనంత గిరిధర్,గాజెంగి వెంకటయ్య, పొన్నం రమేష్ కామని లక్ష్మయ్య,చెరుకు మహేశ్వర శర్మ,కన్నవేని మల్లారెడ్డి,లక్కాడి రాజారెడ్డి,రంగోజి శ్రీనివాస్, జగదీశ్వర్, ఉమారాణి లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా 2005-06 బ్యాచ్ విద్యార్థులు చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు తెలిపారు.ఇరవైసంవత్సరాల తర్వాత మళ్లీ కలుసుకునే అవకాశం వచ్చిందని ఆనందించారు.అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడిపే స్థాయికి విద్యార్థులు ఎదగడం గర్వకారణంమని అన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బొల్లె రమేష్,అబ్దుల్ వాజిద్, అందె శంకర్,ఆకు రాజేందర్,వంగల ప్రవీణ్ జె.బాపురావు,మ్యాకల తిరుపతి, సాదిక్,కళ్యాణ్, రామెల్లి సురేష్, ముజాహిద్ ముజ్జు,చెలిమెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# వివాహ కుటుంబానికి చేయూతనిచ్చిన కౌన్సిలర్.

- మానవత్వం చాటుకున్న రేణుక -రాజు.



**సిరిసిల్ల /ప్రజావాణి :**సిరిసిల్ల పట్టణ సుందరయ్యనగర్, సిక్ వాడ కు చెందిన టాక్ అమ్మన్ కౌర్-జగ్గూ సింగ్ కూతురు జమున వివాహం సందర్భంగా స్థానిక 36 వ వార్డు కౌన్సిలర్ కల్లూరి రేణుక-రాజు స్పందించి 50 కిలోల బియ్యం అందించి నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వధువు బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్ కల్లూరి రేణుక-రాజు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్,గోక లక్ష్మిరాజం, ఎర్రం రాజు,కుల్ల శ్రీనివాస్,కోడూరి మల్లేశం,కళ్లెపెల్లి రమేష్,నంగునూరి శ్రీనివాస్ వధువు బంధువులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలోని భక్తుల రద్దీ



**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 24 (ప్రజావాణి)** వేసవి సెలవులు మరియు ప్రభుత్వ సెలవు దినము కావడంతో ఈ రోజు (24.05.2026) అధిక సంఖ్యలో భక్తులు ఆలయాన్ని సందర్శిస్తున్నారు.ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం పలు ఏర్పాట్లు చేసినట్లుగా కార్యనిర్వహణాధికారి శ్రీ యం.శ్రీనివాసరావు తెలియజేశారు. ముఖ్యంగా భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.సౌకర్యాల కల్పనలో భాగంగా ప్రతి రోజు ఉదయం 6.00 గం. లకు క్యూ కాంప్లెక్స్‌లోని భక్తులకు వేడి పాలు అందజేయటం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఈరోజు క్యూ కాంప్లెక్సులో అల్పాహారంగా కట్టుపొంగలి, పులిహోర, పెరుగన్నం అందజేయడం జరిగిందన్నారు. అలాగే వేడిపాలు అందజేసిన తరువాత నిరంతరం మంచినీరు, మజ్జిగ, బిస్కెట్లు భక్తులకు అందజేయబడ్డాయన్నారు.అదేవిధంగా ఎండ తీవ్రత కారణంగా క్షేత్రంలో పలుచోట్ల చలివేంద్రాలను కూడా ఏర్పాటు చేయబడ్డాయన్నారు. ఈ చలివేంద్రాలలో చల్లని మంచినీటితోపాటు మజ్జిగ కూడా భక్తులకు అందజేయడం జరుగుతోందన్నారు.కాగా వేకువజామున 3.00 గంటలకు ఆలయ ద్వారాలు తెరచి ప్రాత:కాలసేవలను జరిపించిన అనంతరం వేకువజామున గం. 4.30ల నుంచి సాయంత్రం గం. 4.30ల వరకు దర్శనాలు కొనసాగించబడ్డాయన్నారు. అదేవిధంగా తిరిగి సాయంత్రం గం. 5.30ల నుండి దర్శనాలు కొనసాగుతాయన్నారు.కాగా ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా ఈ ఉదయం కార్యనిర్వహణాది కారివారు ఆలయ ప్రాంగణంలోని క్యూలైన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులతో నేరుగా మాట్లాడి ఏర్పాట్లపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

# భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లికి బోనాలు





**రాయికల్; మే 24 (ప్రజావాణి):** రాయికల్ పట్టణంలోని కేశవనగర్ లో విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ తల్లికి బోనాలు ఘనంగా సమర్పించారు.ఈ సందర్భంగా మాతలు ఇంటింటా బోనం వండుకొని నెత్తిన ఎత్తుకొని డప్పు చప్పుల్లు, పోతరాజుల విన్యాసాల మధ్య భక్తి శ్రద్ధలతో ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. గత సంవత్సరం విగ్రహ పునః ప్రతిష్ఠ ఏర్పాటు చేసిన సందర్భంగా 11 నెలలో మారు బోనం తీయడానికి విశ్వబ్రాహ్మణ కులస్తులు అందరూ ఐకమత్యంతో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో గట్టుపెల్లి నరహరి,గట్టుపెల్లి శ్రీనివాస్ (పూజారి),గట్టుపెల్లి నర్సయ్య,పెడివెల్లి నడ్పి నర్సయ్య,ఇమ్మడి విజయ్ కుమార్,పెడివెల్లి అభినవ్, గట్టుపెల్లి రవి కిరణ్,గట్టుపెల్లి నవీన్,గట్టుపెల్లి మహేష్,గట్టుపెల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు గవినోళ్ల భాస్కర్ రెడ్డి





**ప్రజావాణి దేవరకద్ర :**చిన్న చింతకుంట మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఎన్టీవీ రిపోర్టర్ శ్రీకాంత్ కుమార్తె పుట్టు చీర కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) సోదరుడు, జిల్లా కాంగ్రెస్ నాయకులు గవినోళ్ల భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి ఆత్మీయంగా పాల్గొని కుటుంబ సభ్యులతో మాట్లాడారు. చిన్నారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక నాయకులు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

- నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయి
- బెజ్జంకి ఎస్సై తోట తిరుపతి



**బెజ్జంకి, మే 24(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామంలో బెజ్జంకి ఎస్సైగా నూతన బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా గుగ్గిళ్ల గ్రామానికి విచ్చేసిన బెజ్జంకి ఎస్సై తోట తిరుపతిని గ్రామపంచాయతీ సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య, ఉపసర్పంచ్ దూగ్యని లావణ్య–మోహన్, వార్డు సభ్యులు కొంకటి సురేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో భద్రతా పరిరక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల వల్ల నేరాల నియంత్రణతో పాటు గ్రామంలో శాంతిభద్రతలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన హక్కుల పోరాట సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా లావుడియా శీను నియామకం.



**హుజుర్నగర్ (ప్రజావాణి)మే 25:** గిరిజన హక్కుల పరిరక్షణ,అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న గిరిజన హక్కుల పోరాట సమితి (GHPS) సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా లావుడియా శీనును నియమించినట్లు సమితి రాష్ట్ర అధ్యక్షుడు బి. నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజనుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం సమితి నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. జిల్లాలో సమితిని మరింత బలోపేతం చేయడంతో పాటు గిరిజన సంక్షేమం కోసం లావుడియా శీను కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతనంగా నియమితులైన జిల్లా అధ్యక్షుడు లావుడియా శీను మాట్లాడుతూ, గిరిజనుల హక్కుల సాధన, ప్రభుత్వ పథకాల అమలు, సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. సమితి నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు, కార్యకర్తలు మరియు గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాయికల్ మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక



**రాయికల్;మే 24 (ప్రజావాణి):**రాయికల్ మండల విఘ్నేశ్వర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సర్వ సభ్య సభ్యులు ఆదివారం సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన కార్యవర్గాన్ని ఎన్నికల ద్వారా ఎన్నుకున్నారు. నూతన మండల అధ్యక్షులుగా గుగ్గిల రాజు,ప్రధాన కార్యదర్శిగా కోరుకొండ శేఖర్, కోశాధికారిగా నాయిని శివకుమార్ లు ఎన్నికయ్యారు. ఎన్నికలను జగిత్యాల జిల్లా ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కస్తూరి శ్యాంసుందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి,జిల్లా కోశాధికారి అంగడి వంశీకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కస్తూరి రాకేష్ (ఉపాధ్యక్షులు),రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వేముల శ్రీనివాస్ లు పర్యవేక్షించారు. ఎన్నికల అధికారులుగా సామల్ల కార్తీక్, సిరిపురం అజయ్ నిర్వహించారు. నూతన కార్యవర్గ సభ్యులను జిల్లా,రాష్ట్ర నాయకులు,తోటి ఫోటోగ్రాఫర్లు అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన అధ్యక్షులు మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మున్ముందు అసోసియేషన్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# షాద్ నగర్ లో మంత్రి వాకిటి శ్రీహరికి ఘన స్వాగతం



**షాద్ నగర్ ప్రజా వాణి మే 24:**షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంనికి విచ్చేసిన రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, మరియు క్రీడల శాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరికి ఘనంగా స్వాగతం పలికిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్ తదితరులు. మంత్రికి శాలువా పుష్పగుచాలతో మహిళా నాయకురాలు అదేవిధంగా నేతలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, సీనియర్ నేత కృష్ణారెడ్డి,మాజీ మున్సిపల్ ఛైర్మన్ అగ్గనూర్ విశ్వం, చెంది తిరుపతిరెడ్డి , పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, కౌన్సిలర్ , సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# అక్రమాలు వెలుగులోకి... జోరుగా చేపల వేట

- ఊరకుంట పెద్ద చెరువును జల్లెడ పడుతున్న కాంట్రాక్టర్
- ముంచుకొస్తున్న గడువు...?
- గడువు ప్రకారం ఖాళీ చేస్తారో...?లేదో...?
- తొలిసారి సంఘం ఆధ్వర్యంలో చేప పిల్లలు వదిలేందుకు” రంగం సిద్ధం”..?
- ఐదేళ్లుగా కొనసాగుతున్న దళారీ వ్యవస్థకు చెక్ పెట్టిన పందిళ్ళపల్లి బొప్పారం మత్స్యకారులు



నిబంధనలకు విరుద్ధంగా ఉన్నా సరే.. ఊరకుంట మాదే..?



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి, మన ప్రజావాణి:**ఉమ్మడి రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం వరకు అధికారికంగామత్స్య సొసైటీలు కాంట్రాక్టు ఇచ్చే విధానం లేకపోయినప్పటికీ పరపతి పలుకుబడి రాజకీయ అండదండలు అంగ బలం అర్థబలం తోడు కావడంతో ఖమ్మం జిల్లాలో కొన్ని మత్స్య సొసైటీలలో కాంట్రాక్టు వ్యవస్థ గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతోంది. లీజుకు తీసుకున్న వ్యాపారులు ఆయా సొసైటీలలో ప్రత్యక్షంగా పరోక్షంగా జోక్యం చేసుకుంటూ మత్స్యకారుల ఐక్యతకు భంగం కలిగిస్తూ విభేదాలు వివాదాలు రాజేస్తూ సొసైటీలను విచ్ఛిన్నం చేసి బలహీనపరిచి ఆ బలహీనతలను అడ్డుపెట్టుకొని లీజులు పొందుతున్నట్లు జిల్లా ప్రజలు మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. కాగా గత కొన్ని రోజులుగా మన ప్రజావాణి తెలుగు దినపత్రిక సమగ్ర సంచలన కథనాలు వెలుగులోకి రావడంతో ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి మత్స్య సొసైటీ సభ్యులు పాలకవర్గం ఏకమై మెజార్టీ ప్రకారం కాంట్రాక్టు వ్యవస్థకు మంగళం పాడి తీర్మానం చేయటం విశేషం. ప్రభుత్వం ఇచ్చే చేప పిల్లలను పందిళ్ళపల్లి పెద్ద చెరువు ఊరకుంట మరో రెండు కుంటల్లో వదులుకొని జీవన ఉపాధి పొందేందుకు నిర్ణయించి తీర్మానం చేయటం శుభ పరిణామంగా జిల్లా మత్స్యకారులు అంటున్నారు. ప్రధానంగా పందిళ్ళపల్లి మత్స్య సొసైటీలో ఊరకుంటతోపాటు మరో రెండు కుంటలు సొసైటీ పరిధిలో అధికారికంగా చేరడంతో మత్స్యకారుల్లోని యువత ఇటీవల సభ్యత్వాలు పొంది కొత్త సాంప్రదాయానికి శ్రీకారం చుట్టడం పట్ల మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సొసైటీ పరిధిలో కాంట్రాక్టర్కు జూన్ 10వ తారీఖు వరకు సొసైటీ గడువు విధించి నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో జరిగిన ప్రైవేటు పంచాయతీల తీర్మానం ప్రకారం కాంట్రాక్టర్ పెద్ద చెరువుతోపాటు ఊరకుంటలో జోరుగా చేపలు వేట కొనసాగిస్తున్నట్లు మత్స్యకారులు అంటున్నారు. గడువులోగా కాంట్రాక్టర్ చేపల వేట ముగిసేటట్లు చర్యలు తీసుకోవాలని పలువురు మత్స్యకారులు జిల్లా అధికారులను కోరుతున్నారు. ఈ సొసైటీలో తొలిసారి సంఘం ఆధ్వర్యంలో చేప పిల్లలను వదిలేందుకు మత్స్యకారులు ఒక ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నట్లు తెలిసింది. ఐదేళ్లుగా అనధికారికంగా కొనసాగుతున్న దళారీ వ్యవస్థకు చెక్ పెడుతూ పందిళ్ళపల్లి బొప్పారం మత్స్యకారులు తీర్మానం చేయటం పట్ల జిల్లా మత్స్యకారులు సామాజిక కార్యకర్తలు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మట్టి మాఫియా జాతర..వెనుక ఉన్న ఆ పెద్ద హస్తం ఎవరిది?

- చర్యలు తీసుకోకపోతే మండల ఆఫీస్ ముట్టడికి పిలుపునిస్తాం మూడు రమేష్
- కోపాకుల చెరువును మింగేస్తున్న గ్యాంగ్.. చూసి చూడనట్లు నటిస్తున్న అధికారులు!
- ఎమ్మెల్యే నా వెనక ఉన్నాడు.. ఏం చేసుకుంటారో చేసుకోండి మైనింగ్ దండగాల్ల ఓపెన్ ఛాలెంజ్!
- అక్రమ తవ్వకాలు ఆపకుంటే ఊరుకునేది లేదు మూడు రమేష్









**చెన్నారావుపేట మే 24 ప్రజావాణి :**ప్రజారక్షణ కరువైంది పకృతి వనరుల దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయింది!వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల శివారులోని కోపాకుల చెరువు ఇప్పుడు మట్టి మాఫియా కు కామదేనువుగా మారింది. పగలు రాత్రి అనే తేడా లేకుండా టిప్పర్లతో చెరువు గుండెలను తవ్వేస్తుంటే.. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై స్థానికులు నిప్పులు చెరుగుతున్నారు. ఈ అక్రమ దందా వెనుక అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే హస్తం ఉందనే ఆరోపణలు నియోజకవర్గంలో దావాగ్నిలా రేగుతున్నాయి. దీనిపై మూడు రమేష్ ఆదివారం మీడియా ముందు అధికార యంత్రాంగంపై మట్టి దందాగాల్లపై తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. వ్యవసాయం పేరుతో పర్మిషన్లు తెచ్చుకొని దాంట్లో టిప్పర్ల లోడ్ కు సంబంధించిన వివరాలు లేకుండా ఇటుక బట్టీలకు కమర్షియల్ గా లక్షల రూపాయలకు మట్టిని అమ్ముకుంటున్న ఓర్సు తిరుపతి, మరియు మండల కేంద్రానికి చెందిన మరో వ్యక్తిని గ్రామస్తులు అడ్డుకోగా మాకు ఇరిగేషన్ అధికారుల పర్మిషన్ ఉంది ఎమ్మార్వో ఆఫీస్ రిసీవ్డ్ కాపీ ఉంది మా వెనుక ఎమ్మెల్యే ఉన్నాడు ఏం చేసుకుంటారో చేసుకోండి అవసరమైతే ఎమ్మెల్యే తోనే మీకు ఫోన్ చేయిస్తాం అన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై మూడు రమేష్ స్పందిస్తూ అసలు ఈ అక్రమ దందాలో ఇరిగేషన్ రెవెన్యూ అధికారుల వాటా ఎంత? ఎంత ప్యాకేజీలు ముడుతున్నాయని ఇంత దారుణంగా మౌనం వహిస్తున్నారు? అని ఘాటుగా ప్రశ్నించారు. కంటి ముందే హిటాచీలు టిప్పర్లు తిరుగుతున్న కనీసం పట్టించుకోని రీతిలో అధికారుల చేతులు కట్టేసింది ఎవరు? అధికార పార్టీ ఒత్తిళ్లకు అధికారుల లొంగిపోయారా? రేపు పొద్దున చెరువులు ఎండిపోయి భూగర్భ జలాలు పాతాళానికి పడిపోతే అన్నదాతల పరిస్థితి ఏంటి? భవిష్యత్తులో ఈ నష్టానికి బాధ్యత ఎవరు వహిస్తారు? సామాన్య ప్రజలు ఇల్లు కట్టుకోవడానికి చిన్న తప్పు చేసిన జరిమానాలు వేసే అధికారులు.. పర్యావరణాన్ని నాశనం చేస్తున్న మట్టి మాఫియా పై కేసులు ఎందుకు పెట్టడం లేదని రమేష్ ప్రశ్నించారు. కోపాకుల చెరువును కాపాడుకోవడానికి ఎంతటి పోరాటానికైనా సిద్ధమని మూడు రమేష్ హెచ్చరించారు. అధికారులు ఇప్పటికైనా ఏసీ రూముల నుంచి బయటకు వచ్చి తక్షణమే అక్రమ తవ్వకాలను నిలిపివేసి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున మండల ఆఫీస్ ముట్టడికి పిలుపునిస్తామని అక్రమార్కుల ఆట కట్టిస్తామని హెచ్చరించారు.

# పలాస జంట పట్టణాల్లో నీ ప్రైవేటు కాలేజీలు , పాఠశాలలపై పర్యవేక్షణేది...?

- పలాస లోని కొందరు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలు అతిక్రమిస్తున్నాయి.
- పాఠశాలల్లో ఫీజులు ఇష్టారీతిన వసూలు చేస్తున్నారు.
- మెరుగైన వసతులు పేరుతో భారీ ఫీజులు వసూళ్లు?







**పలాస, ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం లోని పలాస జంట పట్టణాల్లో నీ ప్రైవేటు కాలేజీలు , స్కూళ్లు నిబంధనలు అమలు చేయడం లేదు. ఆయా ప్రవేట్ స్కూళ్లు కాలేజీలకు సంబంధించి అధికారులు పర్యవేక్షణ లేకుండా పోయింది. దీన్ని ఆసరాగా చేసుకొని కొందరు తమ పాఠశాలల్లో మెరుగైన వసతులు ఉన్నాయని, పాఠశాలల చివరలో టెక్నో తదితర పేర్లు తగిలించి 30 నుంచి 40 శాతం వరకు ఫీజులు పెంచుతున్నారు. పలాస జంట పట్టణాల్లో కొందరు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలు అతిక్రమిస్తున్నాయి. పాఠశాలల్లో ఫీజులు ఇష్టారీతిన వసూలు చేస్తున్నారు. తమ పాఠశాలల్లో మెరుగైన వసతులు ఉన్నాయని, పాఠశాలల చివరలో టెక్నో తదితర పేర్లు తగిలించి 30 నుంచి 40 శాతం వరకు ఫీజులు పెంచుతున్నారు. దీనికి తోడు విద్యార్థుల యూనిఫాం, పుస్తకాలు ఆయా పాఠశాలలకు అనుబం ధంగా ఉన్న కొన్ని షాపుల యజమానులతో బేరం కుదుర్చుకుంటున్నారు. తమ పాఠశాలలకు సంబంధించిన పుస్తకాలు ఎక్కడా లభించవని తాము చెప్పిన దుకాణంలోనే దొరుకుతాయని విద్యార్థుల తల్లిదండ్రులకు మెసెజ్‌లు పంపుతూ తెలియజేస్తున్నారు. యూనిఫాంలు, పుస్తకాలు, అధిక ఫీజులు వసూలు చేయవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ జిల్లాలో అమలు కావడం లేదు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నా సంబంధిత విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.
కూటమి ప్రభుత్వం విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థులు తల్లి తల్లిదండ్రులు కోరుతున్నారు..


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# మౌలిక సదుపాయాలకే అధిక ప్రాధాన్యత

- కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్
- అనఘాపురి కాలనీలో అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేయించండి



**మేడిపల్లి మే 24( మన ప్రజావాణి)** కాలనీలలో మౌలిక వసతులకే అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లుగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ తెలిపారు. అనఘాపురి కాలనీ వ్యవస్థాపక అధ్యక్షుడు వెల్లెంకి జయపాల్ రెడ్డి, కాలనీ ముఖ్యులు మెంతెన అబ్బసాయిలు ఆధ్వర్యంలో కాలనీ సమస్యలపై కొత్త కిషోర్ గౌడ్ ను ఆదివారం ఆయన కార్యాలయంలో కలిశారు.కాలనీలో అసంపూర్తిగా మిగిలిన అభివృద్ధి పనులు పూర్తి చేయించాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ ను కాలనీ ముఖ్యులు కోరారు.ఈ సందర్భంగా కాలనీ వ్యవస్థాపక అధ్యక్షుడు వెల్లెంకి జయపాల్ రెడ్డి,మెంతెన అబ్బ సాయిలు మాట్లాడుతూ రోడ్డు నెంబర్ 1 లోని సిసి రోడ్డు పనులు పూర్తి చేయించాల్సిందిగా కోరారు.ఇప్పటికే మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ తన పదవీకాలంలో రూ. 80 లక్షల అభివృద్ధి పనులు పూర్తి చేయించినట్లుగా వెల్లడించారు.అసంపూర్తిగా మిగిలిన కమ్యూనిటీ హాలు, పార్కు ప్రహరీ నిర్మాణాలను పూర్తి చేయించాల్సిందిగా కోరారు.దీనికిగాను కొత్త కిషోర్ గౌడ్ ను కాలనీవాసులు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.అనంతరం కొత్త కిషోర్ గౌడ్ మాట్లాడుతూ మరో వారం రోజుల్లో రోడ్డు నెంబర్ 1 లో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.అలాగే అసంపూర్తిగా మిగిలిన కమ్యూనిటీ హాలు భవన నిర్మాణం,పార్క్ ప్రహరీల నిర్మాణాలను త్వరలోనే పూర్తి చేయిస్తానని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వెల్లెంకి జయపాల్ రెడ్డి,మెంతెన అబ్బసాయిలు,మహదేవభట్ల శ్రీనివాస్ శర్మ,కొంగరి సంతోష్,కొత్తోజు కృష్ణ, గంద్రతి శ్రీనివాస్, రామచంద్రయ్య, తవిడబోయిన సుబ్రహ్మణ్యం,ఆకిటి సుధాకర్ రెడ్డి,కిష్టాది మహేంద్ర చారి,గట్టోజు కృష్ణ చారి,ఎలుగు సాయి,పబ్బ ప్రకాష్,ఎంపటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో నీటి కష్టాలు

- వాటర్ ట్యాంకర్ల చుట్టూ తిరుగుతున్న ప్రజలు..!
- బీఆర్ఎస్ ఉన్నప్పుడే బాగుండేదన్న ప్రజలు..!





**మేడిపల్లి మే 24( మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ బుద్ధానగర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు, నాయకులు, స్థానికులతో కలిసి కాలనీల్లో పర్యటించి నీటి సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ సమర్ధవంతమైన తాగునీటి సరఫరా జరిగేదని,కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రజలు తాగునీటి కోసం ట్యాంకర్ల చుట్టూ తిరిగే పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. పలుచోట్ల రోజుల తరబడి నీటి సరఫరా లేక మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.నీటి సమస్యపై ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.స్థానికులు మాట్లాడుతూ "బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎప్పుడూ ఇలాంటి నీటి కష్టాలు చూడలేదు ఇప్పుడు మాత్రం ప్రతి కాలనీలో ట్యాంకర్ల కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి వచ్చింది అని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే ప్రజల తరపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి,కొల్తూరి మహేష్,మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, మహిళా అధ్యకురాలు నిర్మల,యూత్ అధ్యక్షుడు ప్రభు,ఆకుల మధుకర్, గడీల జగన్ రెడ్డి,వీరమళ్ళ జగన్నాథం,ఏనుగు రాంరెడ్డి, ఇంద్రారెడ్డి,శంకర్,వారికల శ్రీనివాస్,బుల్లెట్ శంకర్, అశోక్ రెడ్డి,నర్సి రెడ్డి, వెంకట్,కైసర్,అక్షిత్ యాదవ్,సాయి శెట్టి,కోల శ్రీనివాస్,ప్రవీణ్,శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాగర్‌గూడ ఈసీ వాగులో ఇసుక అక్రమ రవాణా

- అడ్డుకున్న గ్రామస్తులు
- టిప్పర్లు,జెసిబి స్వాధీనం చేసుకున్న పోలీసులు
- అడుగంటుతున్న భూగర్భజలాలు















**షాబాద్// 24మే ( ప్రజావాణి )**షాబాద్ మండలం నాగర్‌గూడ ఈసీ వాగులో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై రుద్రారాం గ్రామస్తులు అడ్డుకొని,పోలీసులకు అప్పగించారు.గత 4 రోజుల నుంచి జరుగుతున్న ఈ అక్రమాన్ని గ్రామస్తులు చివరకు పట్టుకున్నారు. వాగులో ఇసుకను టిప్పర్ నెంబర్ టి జి 12 టి 2745,జెసిబి నెంబర్ టి ఎస్ 36 ఎల్ 9258 సహాయంతో అక్రమంగా తరలిస్తున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని టిప్పర్, జెసిబి లను స్వాధీనం చేసుకొని షాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ టిప్పర్ పోతుగల్ గ్రామానికి చెందిన కేశేపల్లి కర్ణాకర్ రెడ్డి,భాను రెడ్డి కి చెందినదిగా స్థానికులు పేర్కొంటున్నారు.ఈ సందర్భంగా గ్రామ రైతులు మాట్లాడుతూ... నదిలో ఇసుకను తరలించడం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుకను తరలించడం వల్ల పంట పొలాలు పాడై వ్యవసాయ పంటలకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు.ఈ ఇసుక తరలింపు జెసిబి లతో గుంతలను తీయడం వల్ల రైతులు వర్షాకాలంలో గుంటలో పడి ప్రాణాలు కోల్పోయరని అన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేయాలని పోలీసులను కోరారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా జరుగుతున్న ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కృషితో పొద్దు తిరుగుడు ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్..

**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నిరంతర పోరాటం ఫలించింది. పోరాటాల మధ్య పొద్దు తిరుగుడు ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రేపటి నుండి కొనుగోళ్లు ప్రారంభిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఎమ్మెల్యేతో ఫోన్‌లో మాట్లాడి హామీ ఇచ్చారు. గత రెండు నెలలుగా పొద్దు తిరుగుడు ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల తొగుట మార్కెట్‌లో వర్షానికి తడిసిపోయిన ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రైతులకు అండగా నిలిచి ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. కొనుగోళ్లు ప్రారంభించకపోతే రైతులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పలుమార్లు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుతో ఫోన్‌లో మాట్లాడి రైతుల దుస్థితిని వివరించారు. రెండు సార్లు వర్షాలు కురవడంతో ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారని, రెండు నెలలుగా మార్కెట్ యార్డుల్లో ధాన్యం పోసి కొనుగోళ్ల కోసం రైతులు ఎదురుచూస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఎమ్మెల్యే విజ్ఞప్తికి స్పందించిన మంత్రి సోమవారం నుంచే కొనుగోళ్లు ప్రారంభించాలని కలెక్టర్‌లకు ఆదేశాలు ఇస్తామని ఫోన్‌లో తెలిపారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మంత్రివర్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఇప్పటికే మొక్కజొన్న, పొద్దు తిరుగుడు ధాన్యం విక్రయించిన రైతులకు త్వరగా డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.ఇప్పటికే చాలా మంది రైతులు తమ పొద్దు తిరుగుడు ధాన్యాన్ని ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకున్నారు.. మార్కెట్ లలో ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసే అవకాశం కల్పించడంతో రైతులు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.



# బీజేపీ కార్యకర్తను పరామర్శించిన అందె బాబయ్య

- పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది...ఎంకనోళ్ళ వెంకటేష్



**షాద్ నగర్ ప్రజా వాణి మే 24:**ఎలికట్ట గ్రామానికి చెందిన బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షులు అంబటి వెంకటేష్ తల్లి అంబటి జంగమ్మ ఇటీవలే అనారోగ్యం తో స్వర్గస్థులయ్యారని తెలుసుకున్న బీజేపీ పార్టీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షాద్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ అందె బాబయ్య ఈ రోజు బీజేపీ నాయకులు అంబటి వెంకటేష్ ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి దైర్యం చెప్పారు. బూత్ కమిటీ అధ్యక్షులైన వెంకటేష్ కుటుంబానికి ఎల్లవేళ్ళాల బీజేపీ పార్టీ అండగా ఉంటుందని బీజేపీ సీనియర్ నాయకులు ఎంకనోళ్ళ వెంకటేష్ పేర్కొన్నారు...

# చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి...



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** నార్సింగి మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మైలారం బాబు గారి వదిన కుమ్మరి నీల ప్రథమ వర్ధంతి సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గారు.. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే గారు, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి....



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** :నార్సింగి,చేగుంట మండలాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇరవై రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు వేచిచూస్తున్నప్పటికీ, సరిపడా లారీలు లేకపోవడం, కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగడం వల్ల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. కలెక్టర్, అదనపు కలెక్టర్, ఎంఆర్ఓ, ఏఓలకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా సమస్యలు పరిష్కారం కాలేదని విమర్శించారు.వడదెబ్బల కారణంగా ఇద్దరు రైతులు అస్వస్థతకు గురైన ఘటనలను ప్రస్తావిస్తూ, రైతులు తీవ్ర మానసిక వేదనలో ఉన్నారని తెలిపారు. “మా ధాన్యాన్ని కొనకపోతే ఆత్మహత్యలు చేసుకుంటాం,ధాన్యానికి నిప్పంటిస్తాం” అనే స్థితికి రైతులను నెట్టివేసిందని ప్రభుత్వంపై మండిపడ్డారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి, సంబంధిత మంత్రులు, అధికారులు ఎవరూ రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు.ఈ ప్రాంతంలో భారీగా వరి దిగుబడి వచ్చినప్పటికీ, ఉన్న ఎనిమిది రైస్ మిల్లుల్లో కూడా ధాన్యం సక్రమంగా దింపడం లేదని, దింపిన చోట్ల కిలోకు కిలోన్నర వరకు తరుగు పేరుతో కోతలు వేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా సివిల్ సప్లై అధికారులు, కలెక్టర్ స్పందించి రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.రోడ్లపై ధర్నాలు చేసినా,వినతిపత్రాలు ఇచ్చినా ప్రభుత్వం స్పందించడం లేదని, బీఆర్ఎస్ పార్టీ రైతుల తరఫున పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు. మరో రెండు మూడు రోజుల్లో మొత్తం ధాన్యాన్ని ఎత్తకపోతే అసెంబ్లీ ముట్టడికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ధాన్యం కొనుగోళ్లపై ముందస్తు ప్రణాళికతో పనిచేసేవాళ్లమని, ఏ గ్రామంలో ఎంత ధాన్యం వస్తుంది, రైస్ మిల్లుల సామర్థ్యం ఎంత, గోదాముల పరిస్థితి ఎలా ఉందో ముందుగానే అంచనా వేసి చర్యలు తీసుకునేవాళ్లమని తెలిపారు.ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతుల బాధలను పట్టించుకోవడం లేదని, కేవలం సమావేశాలు, ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

# పంటపొలాల్లో గడ్డిని తగలబెట్టవద్దు...

- రాయపోల్ ఎస్సై మానస...



**రాయపోల్, 24 మే ( ప్రజావాణి):**పంట కోసిన తర్వాత పంట పొలాల్లో రైతులు ఎట్టి పరిస్థితుల్లో గడ్డిని అంటిపెట్టకూడదని రాయపోలు ఎస్ ఐ మానస రైతు సోదరులకు విజ్ఞప్తి చేశారు. పంట కోత అనంతరం మిగిలిపోయే పంట అవశేషాలు, చెత్త, పోలాల్లోని ఎండిన గడ్డి తగలబెట్టవద్దు. పంట అవశేషాలను తగలబెట్టడం వల్ల భూమి సారవంతత తగ్గిపోవడంతో పాటు నేలలో ఉండే ఉపయోగకరమైన సూక్ష్మజీవులు, పురుగులు నశిస్తాయి. దీని వల్ల భవిష్యత్తులో పంట దిగుబడులు తగ్గే అవకాశం ఉంటుంది. అగ్ని వేగంగా వ్యాపించి సమీపంలోని ఇళ్ళు, గడ్డి వాములు, విద్యుత్ తీగలు మరియు ఇతర ఆస్తులకు నష్టం కలిగించే ప్రమాదం ఉంది. కాబట్టి రైతులు పంట అవశేషాలను కాల్చకుండా వాటిని ఎరువుగా లేదా కంపోస్టుగా వినియోగించుకోవాలని సూచించబడుతోంది. పర్యావరణ పరిరక్షణ మరియు భూమి సారాన్ని కాపాడటం ప్రతి రైతు బాధ్యత. అందరూ సహకరించి పంట అవశేషాల దహనాన్ని పూర్తిగా నివారించండి. ఇటువంటి పంట అవశేషాల దహనం ఎక్కడైనా గమనించినట్లయితే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు...

# మందమర్రి లో టీడీపీ వెర్చ్యువల్ మహానాడు

- మే 27,28 తేదీలలో
- సంజయ్ కుమార్,టీడీపీ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్



**మందమర్రి, (మన ప్రజావాణి) మే 24:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు పుట్టినరోజు వేడుకలను ఈనెల మే 27, 28 వ తేదీలలో మందమర్రి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సింగరేణి కమ్యూనిటీ హాల్ లో ఘనంగా నిర్వహించడానికి ప్రతి తెలుగుదేశం కార్యకర్త నడుం బింగచాలి అని తెలంగాణ తెలుగుదేశం పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి పార్లమెంట్ కు సంబంధించి తెలుగుదేశం వర్చువల్ మహానాడు మీటింగ్ ను తెలంగాణ రాష్ట్రములో లోనే నెంబర్ వన్ వర్చ్యువల్ మహానాడు గా విజయవంతం చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ పెద్దపల్లి సీనియర్ నాయకులు అక్క పాక తిరుపతి, టౌన్ అధ్యక్షులు సంపత్, సంధ్య, సత్యనారాయణ,సుగుణ,కవిత, రంగనాథ్,భాగ్య, రజిత,పారిపెల్లి శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సోమవారం, మే 25, 2026
ప్రజావాణి
తెలుగు డైలీ



# ప్రజా నాట్య మండలి రాష్ట్ర మహాసభలను జయప్రదం

- 25,26 తేదిలో తెలంగాణ రాష్ట్ర ప్రజానాట్యమండలి నాల్గవ మహాసభల గోడపత్రికల ఆవిష్కరణ



**మేడిపల్లి మే 24 ( మన ప్రజావాణి)** తెలంగాణ ప్రజానాట్యమండలి నాల్గవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని బోడుప్పల్ సర్కిల్ భగత్ సింగ్ నగర్ లో ఆదివారం మేడ్చల్ జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి కె ప్రమీల,వెంకటాచారి,దండు రమేష్ ఆధ్వర్యంలో ప్రజానాట్యమండలి మహాసభల గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను కళారూపాల ద్వారా సమాజానికి చేరవేస్తూ సాంస్కృతిక ఉద్యమాలకు దిశా నిర్దేశం తెలంగాణ ప్రజానాట్యమండలి చేస్తుందన్నారు. కళాకారులు సమాజ మార్పుకు వారదులుగా నిలవాలని ప్రజల పక్షాన నిలిచే కళా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాపిరాజు, సైదమ్మ,మాధవి,రమా తార, మహాలక్ష్మి,నరసమ్మ,అండాలు,ఐలయ్య,ఇస్తారి,సోమరాజు,టిక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో సారయ్య మృతి





**ప్రజావాణి శాయంపేట** మండలంలోని కొత్తగట్టు సింగారం కు చెందిన కుక్కల సారయ్య ఆయిల్ ఫామ్ తోటలో అనుమానాస్పదంగా మృతి చెందాడు. తగిన న్యాయం చేయాలంటూ మృతుడి బంధువులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. మాందారి పేటకు చెందిన మల్లారెడ్డి ఆయిల్ ఫాం తోటలో గత రెండేళ్ల నుంచి పనిచేస్తున్నాడు. శనివారం సాయంత్రం ఆయిల్ ఫాం తోటలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరకాల సివిల్ ఆసుపత్రికి తరలించారు. ఆదివారం మాంధారిపేటలోని ఆయిల్ ఫామ్ తోట ఎదురుగా ఉన్న రహదారిలో సారయ్య బంధువులు రోడ్డుపై ధర్నాకు దిగారు చనిపోయిన మృతుని కుటుంబానికి సరైన న్యాయం చేయాలని మృతుడి బంధువులు డిమాండ్ చేశారు. రోడ్డు పై ధర్నా చేయడంతో దారిగుంట వెళ్లే వెహికల్ అర్ధగంట పాటు ఎక్కడి కక్కడ నిలిచిపోయాయి విషయం తెలుసుకున్న శాయంపేట ఎస్సై పరమేశ్వర్ సంఘటన స్థలానికి చేరుకొని సమస్యను పరిష్కరిస్తామని వారిని నచ్చజెప్పి అక్కడనుండి పంపించి రోడ్డుపై నిలిచిన వాహనాలను యధావిధిగా పంపించారు

# కల్వర్టు నిర్మాణ పనులను దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి...



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం :**దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని జాతీయ రహదారి 44 (NH-44) పై కొనసాగుతున్న కల్వర్టు నిర్మాణ పనులను దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ప్రజలకు రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు వేగంగా, నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై వర్షాకాలంలో నీటి పారుదల సమస్యలు తీవ్రంగా ఉండటంతో ప్రజలు, వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా భారీ వర్షాల సమయంలో రహదారిపై నీరు నిల్వ ఉండడం వల్ల ప్రమాదాల అవకాశాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఆధునిక సాంకేతిక ప్రమాణాలతో కల్వర్టు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులు నాణ్యతతో పాటు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే గారు ఆదేశించారు. పనుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ప్రజల భద్రత దృష్ట్యా పనులు జరుగుతున్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, రక్షణ చర్యలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అభివృద్ధి పనుల విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని, దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రహదారి సదుపాయాలు కల్పించడం ద్వారా రవాణా వ్యవస్థ మరింత సౌకర్యవంతంగా మారుతుందని అన్నారు...

# పేదలకు అండగా బండి సదానందం

- అన్నా అన్న వాళ్ళ ఆకలి తీరుస్తున్న నాయకుడు





**మందమర్రి, (మన ప్రజావాణి) మే 24:**మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ ఫ్లైఓవర్ కింద స్వర్గీయ కాకా వెంకటస్వామి దంపతుల స్మారకార్థం నిర్వహిస్తున్న చలివేంద్రం అనేకమంది దప్పికను తీర్చడమే కాక, ప్రతి ఆదివారం పెరుగన్నంతో ఆకలిని కూడా తీర్చడం ప్రజల హృదయాలను గెలుచుకున్నది. ఈ కార్యక్రమానికి నాంది పలికిన నాయకుడు, అన్నా అని పిలవగానే వారి ఆకలిని తీర్చుతున్న నాయకుడు, ప్రజా సమస్యలపై, ప్రజల కోసం కష్టపడుతున్న నాయకుడు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి సదానందం యాదవ్. ప్రతి బుధవారం మజ్జిగ పంపిణీ, ప్రతి ఆదివారం పెరుగన్నం పంపిణీతో ప్రజల మనసులను చురగొన్న నాయకుడు బండి సదానందం. ప్రజల మనసును చూరగొన్న నాయకుడు బండి సదానందం అంటూ ప్రజలు కీర్తిస్తున్నారు. వారు ఇలాంటి ఇంకా మంచి కార్యక్రమాలను చేయాలని, ప్రజలలో మమేకమై ప్రజా సమస్యలు తీర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ సందర్భంగా బండి సదానందం మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆశీస్సులతో ఆ మహనీయుడు కీర్తిశేషులు కాక దంపతుల స్మారకార్థం నిర్వహిస్తున్న ఈ చలివేంద్రం చాలా మందికి చల్లని తోడుగా నిలుస్తుందని తెలిపారు. ప్రజల దాహార్తిని తీర్చడమే నా లక్ష్యమని, ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజల హృదయాల గెలుచుకున్న నాయకులు మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి అని, వారి అడుగుజాడలలో అందరం నడిచి వారికి, మన నియోజకవర్గానికే మంచి పేరు తీసుకురావాలని వారు ఆశించారు.

# పోలీస్ స్టేషన్ లో ఏం జరుగుతోంది.

- ఫోన్‌లో వీడియో రికార్డు చేస్తుంగా లైట్లు ఆర్పేయడంపై పలు అనుమానాలు.

**కొండాపూర్ మే 24(ప్రజావాణి):**న్యాయం చేయాల్సిన పోలీసులు పలుకుబడి ఉన్న నాయకులకు వత్తాసు పలుకుతూ పేదలకు అన్యాయం చేస్తున్నారనే ఆరోపణలు కొండాపూర్ మండలంలో బలంగా వినిపిస్తున్నాయి. శనివారం రాత్రి మండల కేంద్రమైన కొండాపూర్‌లో ఇంటి వద్ద జరిగిన దాడిలో పిర్యాదు చేసేందుకు బాదితుడి స్టేషన్‌కు వెళ్తే ఓ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ఏకంగా ప్రత్యర్థికి సంబందించిన వ్యక్తితో బ్యారక్‌లో కూర్చొని మందు సేవిస్తున్నారని బాదితులు ఆరోపిస్తున్నారు. ఈ తతంగం అంతా బాదితుడు తన మొబైల్‌లో రికార్డు చేస్తుండగా ఆ హెడ్ కానిస్టేబుల్ లైట్లు ,కెమెరాలను ఆపివేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ ఘటనకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కొండాపూర్ గ్రామానికి చెందిన ఇస్మాయిల్‌కు, మహాబూబ్ అనే వ్యక్తికి గతంలో నుండి కూడా విబేదాలు ఉన్నాయి. ఈ విషయంలో 15 రోజుల క్రితం స్థానిక స్టేషన్‌లో పోలీసుల సమక్షంలో ఒకరి దగ్గరకు మరొకరు పోవద్దు పేపర్ కూడా రాసుకున్నారు. అయినప్పటికీ శనివారం రాత్రి మహాబూబ్



అనే వ్యక్తి ఇస్మాయిల్ ఇంట్లో లేని సమయంలో ఇంటి వద్ద గల సీసీ కెమెరాను పగుల గొట్టడంతో పాటు ఇంట్లో ఉన్న ఆడపిల్లలపై ఇష్టానుసారంగా బూతులతో రెట్టిపోయాడు. ఈ విషయాన్ని ఇస్మాయిల్ తల్లి అతడికి ఫోన్‌లో చెప్పగానే అతడు నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్ళాడు. స్టేషన్‌లో ఎవరూ లేకపోవడంతో 10 నిమిషాలు అక్కడే వేచి చూసాడు. చివరకు స్టేషన్ వెనకాలే ఎవరో ఉన్నట్లు శబ్దం రావడంతో వెనకకు వెళ్ళి చూసారు. ఈ సమయంలో తన కుటుంబంపై దాడి చేసిన మహాబూబ్ తో పాటు హెడ్ కానిస్టేబుల్ మద్యం సేవిస్తున్నారని సదరు బాదితుడు వాపోయారు. ఈ విషయంపై బాదితులు తక్షణమే పై అధికారులకు ఫోన్‌లో పిర్యాదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న డిఎస్పీ సత్తయ్య వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన సంఘటనపై ఆరా తీసి సదరు పోలీసును సస్పెండ్ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఈవిషయంపై ఎస్సై సోమేశ్వరిని వివరణ కోరగా రాత్రి 11 గంటలకు స్టేషన్‌కు డిఎస్పీ వచ్చి విచారణ చేయడం జరిగిందని, ఇప్పటివరకు అయితే ఇంకా పై అధికారుల నుండి ఎలాంటి నిర్ణయం రాలేదని వివరించారు.

పోలీసుల తీరుపై పలు అనుమానాలు,

గత కొద్ది రోజులుగా కొండాపూర్ పోలీసుల తీరు పలు అనుమానాలకు దారి తీస్తోంది. పోలీసులు న్యాయం కోసం వచ్చే వారికి కాకుండా కేవలం పలుకుబడి ఉన్నవారికి మాత్రమే సహకరిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్రపటాలకు పాలాభిషేకం

- లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ భూసేకరణకు రూ.583 కోట్లు మంజూరు
- హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు
- ఇది శుభ పరిణామం - కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి

**షాద్ నగర్ ప్రజా వాణి మే 24:**షాద్ నగర్ నియోజకవర్గ చరిత్రలో ఇదొక మైలురాయి అంశమని కనివిని ఎరుగని రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాష్ట్ర మంత్రులు జిల్లా ఎమ్మెల్యేల కృషి ప్రశంసనీయమని కుందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు, పార్లమెంటరీ నాయకుడు పురుషోత్తం రెడ్డి ప్రశంసించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాలాభిషేకం పెద్ద ఎత్తున చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జిందాబాద్



అంటూ పెద్ద ఎత్తున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నినాదాలు చేశారు. షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ అయిన లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.587 కోట్లను మంజూరు చేసిన సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు సందడి చేశారు. బిజీ జనసేన నాయకులు కత్తి చంద్రశేఖర్, మహిళా నాయకురాలు భాగ్యలక్ష్మి తదితరులు పాలాభిషేకంలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ ఛైర్మన్ అందే మోహన్ ముదిరాజ్,మాజీ మున్సిపల్ ఛైర్మన్ అగ్గనూర్ విశ్వం,

పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, కౌన్సిలర్ పెంటయ్య, కొప్పునూరి ప్రవీణ్,బచ్చలి నరేష్, దిలీప్, బాలరాజు గౌడ్, శ్రీనివాస్, సాదిక్, ముబారక్ అలీ ఖాన్, సోలిపూర్ అనీల్, జయప్రకాష్ , నీరటి వాసు, అర్జున్ లక్ష్మణ్ మంగ మధు, ప్రదీప్ ముదిరాజ్, మనీష్ ,తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం 587 కోట్లు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కి మ్మెల్యే శంకరన్నకు పాలాభిషేకం చేసి మా కొందుర్గు మండల రైతాంగం తరుపున ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు పాలాభిషేకం చేసిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,మండల అధ్యక్షులు కోగూరి పురుషోత్తం రెడ్డి,నాళమోని శ్రీధర్,రాయికల్ శ్రీనువాస్,సుదర్శన్ గౌడ్ నాయకులు బాలరాజ్ గౌడ్,జితేందర్ రెడ్డి,జాకారం శేఖర్ జాక్ నాయకులు వెంకట్రామ్ రెడ్డి కరుణాకర్,జనార్ధన్ సర్పంచులు శ్రీను నాయక్,గోపాల్ నాయక్, కనకమామిడి అంజన్, రమేష్, రాజకుమార్,అమర్ నాథ్ రెడ్డి,యాదయ్య తదితరులు హాజరయ్యారు..

# పాలమూరు ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తి చేస్తాం..

- ఎమ్మెల్యే శంకర్ కృషితోనే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కు నిధులు..
- రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ వాకిటి శ్రీహరి..
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో సమావేశం

**షాద్ నగర్ ప్రజా వాణి మే 24:**పాలమూరు ప్రాజెక్టు పేరు చెప్పి రెండుసార్లు ఘనవిజయం సాధించి తరువాత మాట తప్పి కెసిఆర్ పాలమూరు ప్రజలకు ద్రోహం చేశాడు.. కానీ పాలమూరు బిడ్డగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరుకు న్యాయం చేస్తాడు.. పాలమూరు ప్రాజెక్టును వెంటనే పూర్తి చేస్తాం.. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కలను సాకారం చేస్తాం.. అని రాష్ట్ర క్రీడలు, పాడి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను పూర్తి చేయకపోతే ఏ నాయకుడైనా జీవితంలో ఏదో ఒకటి కోల్పోయినట్లే అని స్పష్టం చేశారు. కెసిఆర్ కు అడ్రస్ లేకపోయినా పాలమూరు జిల్లాలో ప్రాజెక్టు పూర్తి చేస్తాడని నమ్మి గెలిపించారని, కానీ కేవలం తమ



అవినీతి కోసం ఈ ప్రాజెక్టును వాడుతున్నారని ఆరోపించారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి 21 స్టేజీలు నీళ్లు దిగుమతి చేసుకుంటామంటూ కేవలం 18 స్టేజీలకు పరిమితం చేశారని, 58 వేల కోట్లు మంజూరు అయితే కేవలం 28 వేల కోట్లు మాత్రమే ఈ ప్రాజెక్టు కోసం ఖర్చు చేశారని విమర్శించారు. ప్రజా సంక్షేమం విషయంలో ఎవరు తప్పు చేసినా ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రజలపై ఉంటుందని, చివరికి తాము తప్పు చేసిన ప్రశ్నించాలని గుర్తు చేశారు. పాలమూరు ప్రాజెక్టు విషయంలో శంకర్ తో కలిసి సీఎంను కలవడం, మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డిని కలవడం, అనుకున్నది సాధించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. బోర్లు వేసిన చుక్క నీరు రాని స్థితిలో ఉన్న పాలమూరుకు ప్రాజెక్టు అవసరం ఎంతగానో ఉందని అన్నారు. ప్రస్తుతం రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలలో కలెక్టరేట్లలో సమావేశాల అనంతరం చర్చించి ప్రాజెక్టు విషయంలో ముందడుగు వేస్తామని స్పష్టం చేశారు. భూసేకరణ నిర్వహించి పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేస్తామని అన్నారు. ఈ విషయంలో వీర్లపల్లి శంకర్ పట్టుదలతో ఉన్నాడని, సీఎం కూడా దీనిని వదిలిపెట్టడని ఆయన స్పష్టం చేశారు. పర్యావరణ అనుమతి లేకుండా, భూసేకరణ లేకుండా ఇష్టారాజ్యంగా పనులు చేపట్టి నిధులు దుర్వినియోగం చేశారని గత ప్రభుత్వం పై విరుచుకు పడ్డారు. కాళేశ్వరం కోట్లు ఖర్చుపెట్టిన గత ప్రభుత్వం పాలమూరును ఎందుకు విస్మరించిందో యువత ప్రశ్నించి తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.

జనగణనతో కొత్త వెలుగు..

జనగణన, కులగణన కార్యక్రమాల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్ని విధాలుగా న్యాయం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ప్రజల కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుంటే పింకు మీడియా తమపై దుష్ప్రచారాలు చేస్తుందని, ఇలాంటివి నమ్మవద్దని శిక్షించారు. గతంలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరిగిందని, ఈవిడత ప్రతి నియోజకవర్గానికి మరో రెండు వేల ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మున్సిపల్ వైస్ చైర్మన్ అందమోహన్, చెంది తిరుపతి రెడ్డి, పి.రఘు, కృష్ణారెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# వేములవాడ ప్రజల హామీలు అమలు చేయాలి.

- లేకపోతే రాజకీయంగా కనుమరుగవుతావ్: తోట ఆగయ్య ఫైర్.
- కేసీఆర్, కేటీఆర్ లపై విమర్శలు చెసే స్థాయి నీకు లేదు.
- ఎమ్మెల్యే అది శ్రీనివాస్ వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు
- రైతుల సమస్యలు, సాగునీటి హామీలపై ఆగ్రహం
- సిరిసిల్ల బీఆర్ఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఘాటు వ్యాఖ్యలు




**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :** వేములవాడ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేదంటే రాజకీయంగా కనుమరుగయ్యే పరిస్థితి వస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ నాయకత్వంపై బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. లేని పోని మాటలు చెప్తూ కేసీఆర్ కేటీఆర్ లపై విమర్శలు చేసిన అది శ్రీనివాస్ మాటలను ఖండిస్తూ సిరిసిల్ల పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కొడంగల్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, ఇతరులను విమర్శించే ముందు గతంలో బహిరంగ సభల్లో చేసిన వ్యాఖ్యలను గుర్తు చేసుకోవాలని అన్నారు. వేములవాడ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా విమర్శలు చేయడం సరికాదని పేర్కొన్నారు. మల్కాపేట రిజర్వాయర్ నిర్మాణం, సూరమ్మ కలికోట చెరువు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. చెరువుల పనుల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, సాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో అరుగళం పండించిన రైతులు పంటను కాపాడుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, లారీలు, బరుదన్, అన్‌లోడింగ్ సమస్యలతో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వేములవాడ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే వేములవాడ లో గల్లీ గల్లీ కి తిరిగి హామీలను ఎండ గాడుతామని, రాజకీయంగా ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తోట ఆగయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, న్యాల కొండా అరుణ, కౌన్సిలర్ లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే లక్ష్యంగా టౌన్ సీఐ శ్రీనివాస్ కఠిన చర్యలు

● దాబాలు, బహిరంగ మద్యం సేవపై ఉక్కుపాదం

రాజన్న సిరిసిల్ల//: ప్రజావాణి

పట్టణంలో శాంతి భద్రతలను కాపాడేందుకు టౌన్ సీఐ శ్రీనివాస్ కఠిన చర్యలు చేపడుతూ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. ముఖ్యంగా బెల్ట్ షాపులు, అనుమతి లేని దాబాలు, అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నారు.
బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వల్ల కుటుంబ కలహాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళలకు అసౌకర్యం, యువతపై చెడు ప్రభావం వంటి అనేక సమస్యలు తలెత్తుతున్నాయని సీఐ శ్రీనివాస్ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలతో పర్యవేక్షణ కొనసాగిస్తూ పలువురిపై కేసులు నమోదు చేసి హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, పట్టణంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు కృషి చేస్తున్న సీఐ శ్రీనివాస్ సేవలను స్థానిక ప్రజలు, వ్యాపార వర్గాలు, మహిళా సంఘాలు అభినందిస్తున్నాయి. యువత మంచి మార్గంలో నడవాలని, చట్టాలను గౌరవించాలని ఆయన చేస్తున్న సూచనలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు పేర్కొన్నారు.



"ప్రజల సహకారంతోనే అక్రమ మద్యం విక్రయాలు, బహిరంగ మద్యం సేవను పూర్తిగా అరికట్టగలం"
సీఐ శ్రీనివాస్

"ప్రజల సహకారంతోనే అక్రమ మద్యం విక్రయాలు, బహిరంగ మద్యం సేవను పూర్తిగా అరికట్టగలం" అని సీఐ శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం పోలీసులు చేపడుతున్న చర్యలతో పట్టణంలో శాంతిభద్రతలు మరింత మెరుగుపడ్డాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# సిడి ప్రియులకు స్వల్ప ఊరట



ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలను లండన్ బులియన్ మార్కెట్ అసోసియేషన్ నిర్ణయిస్తుంది. అక్కడ జరిగే ట్రేడింగ్ ఆధారంగా ప్రపంచ దేశాల్లో ధరలు మారుతుంటాయి. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం వ్యాపారం అమెరికన్ డాలర్లలో జరుగుతుంది. డాలర్ విలువ బలపడితే బంగారం ధరలు తగ్గుతాయి, డాలర్ విలువ తగ్గితే బంగారం ధరలు పెరుగుతాయి. కాబట్టి ప్రతిరోజూ బంగారం, వెండి ధరల్లో మార్పులు జరుగుతూ ఉంటాయి. గత కొన్ని రోజులు వరుసగా పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు మూడ్రోజులుగా తగ్గుముఖం పట్టాయి. ఆదివారం ఉదయం 6 గంటలకు దేశీయ మార్కె ట్‌లో బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి.మే 24 ఆదివారం ఉదయం 6 గంటలకు దేశీయ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,59,060గా ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,45,800 వద్ద కొనసాగుతుంది. ఇక 18 క్యారెట్ల బంగారం ధర రూ. 1,19,290 వద్ద ట్రేడవుతుంది. ఇక దేశీయ మార్కెట్‌లో కేజీ వెండి ధర రూ.2,85,000 వద్ద కొనసాగుతుంది. దాదాపు శనివారం కూడా ఇవే రేట్లు ఉన్నాయి. అంటే నిన్నతో పోల్చుకుంటే ఇవాళ రేట్లలో ఎలాంటి పెరుగుదల లేదు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల సహా దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు స్థిరంగానే ఉన్నాయి.
దేశ వ్యాప్తంగా ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఇలాహైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,59,060 వద్ద ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,45,800 వద్ద ట్రేడవుతోంది.ఇక దేశ రాలాంటి పెరుగుదల లేదు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల సహా దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు స్థిరంగానే ఉన్నాయి.దేశ వ్యాప్తంగా ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఇలాహైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10జధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,59,210 వద్ద ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,45,950 వద్ద ట్రేడవుతోంది.ఇక ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరరూ.1,59,060 వద్ద ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,45,800వద్ద ట్రేడవుతోంది.
బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,59,060 వద్ద ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,45,800 వద్ద ట్రేడవుతోంది.
చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,60,690 వద్ద ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,47,300 వద్ద ట్రేడవుతోంది.కోల్‌కతాలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,59,060 వద్ద ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,45,800 వద్ద ట్రేడవుతోంది.కేరళలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,59,060 వద్ద ఉండగా, అదే 22 10 ల ధర రూ.1,45,800 వద్ద ట్రేడవుతోంది.

# కావ్య మారన్, అనిరుధ్ పెళ్లి.. వీరిద్దరి ఆస్తుల విలువ ఎంతో తెలిస్తే అవాక్కే..

ఐపీఎల్ 2026 సీజన్ లీగ్ దశ ముగింపునకు వచ్చేసరికి మైదానంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటతీరుతో పాటు, ఆ జట్టు యజమాని కావ్య మారన్ వ్యక్తిగత జీవితంపై కూడా పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. కోలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్‌తో ఆమె పెళ్లి పీటలెక్కబోతోందని, స్పెయిన్‌లో వివాహం, చెన్నైలో ఘనంగా విందు ఏర్పాటు చేయనున్నారని నెట్టింట కొన్ని వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే, గతంలో ఇలాంటి పుకార్లపై అనిరుధ్ స్పందిస్తూ "పెళ్లా? నవ్వకండి బాబోయ్.. దయచేసి పుకార్లను నమ్మకండి" అని కొట్టిపారేశారు. తాజాగా మళ్లీ ఈ వార్తలు తెరపైకి రావడంతో, వీరిద్దరి ఆర్థిక బలాబలాలు, ఆస్తుల పోలికపై అభిమానులు ఆరా తీస్తున్నారు.సన్‌రైజర్స్ బాస్ కావ్య మారన్ ఆస్తుల విలువ..సన్ నెట్‌వర్క్ అధినేత కళానిధి మారన్ ఏకైక కుమార్తె అయిన కావ్య మారన్, వ్యాపార రంగంలో తనదైన ముద్ర వేస్తున్నారు. ప్రస్తుతం సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు సీఈఓగా వ్యవహరిస్తూ, ఫ్రాంచైజీ విలువను మూడు వేల కోట్ల రూపాయల పైచిలుకు చేర్చారు.సన్ టీవీ నెట్‌వర్క్ బోర్డులో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న కావ్య మారన్ వ్యక్తిగత ఆస్తుల విలువ సుమారు రూ. 400 కోట్ల నుంచి రూ. 500 కోట్ల వరకు ఉంటుందని అంచనా. కేవలం సన్ గ్రూప్ నుంచి ఆమె అందుకునే వార్షిక వేతనం, డివిడెండ్లు, ఐపీఎల్ ఫ్రాంచైజీ వాటాల ద్వారా ఈ సంపాదన వస్తోంది. ఇక ఆమె కుటుంబ మొత్తం ఆస్తి విలువ దాదాపు రూ. 19,000 కోట్ల పైమాటే. చెన్నైలో రూ. 100 కోట్ల విలువైన విలాసవంతమైన భవనంతో పాటు రేంజ్ రోవర్, మెర్సిడెస్ జీ-వాగన్ వంటి ఖరీదైన కార్లు ఆమె



సొంతం.రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంపాదన ఎంత?
మరోవైపు, దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలోనే కాకుండా బాలీవుడ్‌లోనూ అత్యధిక పారితోషికం తీసుకుంటున్న సంగీత దర్శకుడిగా అనిరుధ్ రవిచందర్ రికార్డు సృష్టిస్తున్నారు. రజనీకాంత్, కమల్ హాసన్, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోల సినిమాలకు సంగీతాన్ని అందిస్తూ బ్లాక్‌బస్టర్ హిట్లు ఇస్తున్నారు. ఇటీవల ఒక సినిమాకు ఏకంగా రూ. 25 కోట్ల పారితోషికం డిమాండ్ చేస్తున్నట్లు చిత్ర పరిశ్రమలో గుసగుసలు వినిపిస్తున్నాయి.
ప్రస్తుతం అనిరుధ్ వ్యక్తిగత ఆస్తుల విలువ దాదాపు రూ. 50 కోట్ల వరకు ఉంటుందని సమాచారం. సినిమాలు, భారీ లైవ్ కాన్సర్ట్‌లు,

# ఇది రా రోహిత్ అంటే.. లేడీ ఫ్యాన్‌కి సారీ చెబుతూ వీడియో..



ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య ఈడెన్ గార్డెన్స్ వేదికగా మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా ముంబై జట్టు బస చేసిన హోటల్ వెలుపల తమ అభిమాన ఆటగాడు రోహిత్ శర్మను ఒక్కసారైనా చూడాలని, సెల్ఫీ దిగాలని వందలాది మంది అభిమానులు గుమిగూడారు. ఆ రద్దీలో ఓ ఫ్యాన్ గర్ల్ చాలా సేపటి నుంచి నిలబడి ఎదురుచూసింది. అయితే, విపరీతమైన జనం, భద్రతా కారణాల దృష్ట్యా రోహిత్ ఆమెను గమనించకుండానే ముందుకు సాగిపోయాడు.ఆ క్షణంలో తన ఆరాధ్య దైవాన్ని కలిసే సువర్ణావకాశాన్ని కోల్పోయానని సదరు యువతి తీవ్ర ఆవేదనకు గురైంది. హోటల్ కారిడార్‌లోనే కన్నీళ్లు పెట్టుకుంటూ, తన బాధను వ్యక్తం చేసిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. రోహిత్‌ను కలవలేకపోయాననే బాధ ఆమె ముఖంలో స్పష్టంగా కనిపించింది.
అభిమాని కోసం ప్రత్యేక వీడియో పంపిన రోహిత్ శర్మ..సాధారణంగా ఎంత పెద్ద స్టార్ ఆటగాడైనా ఇలాంటి చిన్న చిన్న సంఘటనలను పెద్దగా పట్టించుకోరు. కానీ రోహిత్ శర్మ మనసు చాలా పెద్దదని ఈ ఘటనతో మరోసారి రుజువైంది. సామాజిక మాధ్యమాల్లో ఆ యువతి ఏడుస్తున్న వీడియోను చూసిన వెంటనే రోహిత్ స్పందించాడు. ఆమె బాధను అర్థం చేసుకుని, నేరుగా ఒక భావోద్వేగ భరితమైన వీడియో సందేశాన్ని విడుదల చేశాడు. ఆ వీడియోలో రోహిత్ చూపించిన సానుకూలత నెటిజన్ల మనసులను గెలుచుకుంది."నన్ను క్షమించు.. ఆ సమయంలో ఈడెన్ గార్డెన్స్‌లో నిన్ను కలవలేకపోయాను. నేను నీ వీడియోను చూశాను. మైదానం వెలుపల, హోటల్ వద్ద కొన్నిసార్లు విపరీతమైన రద్దీ, గందరగోళం, పెద్దగా శబ్దాలు ఉంటాయి. అందుకే నా దృష్టి నీపై పడలేదు. కానీ నేను నీకు మాట ఇస్తున్నాను, వచ్చేసారి నేను ఎప్పుడు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌కు వచ్చినా ఖచ్చితంగా నిన్ను కలిసి తీరుతాను" అని రోహిత్ శర్మ ఆ వీడియోలో ఎంతో వినమ్రంగా మాట్లాడాడు.నెట్టింట హిట్‌మ్యాన్‌పై ప్రశంసల జల్లు.ఒక అంతర్జాతీయ స్థాయి ఆటగాడు, కోట్లాది మంది అభిమానులు ఉన్న వ్యక్తి.. కేవలం ఒక సాధారణ అభిమాని కన్నీళ్ల కోసం ప్రత్యేకంగా సమయం కేటాయించి, క్షమాపణలు కోరడం సాధారణ విషయం కాదు. రోహిత్ శర్మ చేసిన ఈ అద్భుతమైన పనికి క్రికెట్ ప్రపంచం ఫిదా అవుతోంది. "అందుకే నిన్ను అందరూ హిట్‌మ్యాన్ అని, ఒక మంచి నాయకుడని పిలుస్తారు" అంటూ అభిమానులు సామాజిక మాధ్యమాల్లో కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఆ యువతి కన్నీళ్లను తుడిచేలా రోహిత్ ఇచ్చిన ఈ హామీ ఆమె జీవితంలో ఒక మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.
ఆటగాళ్లకు అసలైన బలం అభిమానులే అని రోహిత్ శర్మ ఈ చర్య ద్వారా నిరూపించారు. ఐపీఎల్ మ్యాచ్‌ల ఒత్తిడిలోనూ తనను ప్రాణంగా భావించే అభిమానుల ఎమోషన్స్‌కు విలువ ఇవ్వడం రోహిత్ గొప్పతనానికి నిదర్శనం. వచ్చేసారి ఈడెన్ గార్డెన్స్‌లో ఈ అభిమానికి, హిట్‌మ్యాన్‌కు మధ్య జరిగే ఆ అద్భుతమైన భేటీ కోసం ఇప్పుడు క్రికెట్ ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

# గ్యాస్ వినియోగదారులకు బిగ్ అలర్ట్.. జూన్ 30లోగా ఇది చేయకపోతే సబ్సిడీ బంద్.

దేశవ్యాప్తంగా ఉన్న ఎల్పీజీ గ్యాస్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం, గ్యాస్ పంపిణీ సంస్థలు కీలక అలర్ట్ జారీ చేశాయి. సాధారణ ఎల్పీజీ సిలిండర్ వాడుతున్న వారైనా లేదా ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద రాయితీ పొందుతున్న వారైనా... వెంటనే అలర్ట్ అవ్వాల్సిన సమయం వచ్చింది. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఒక చిన్న పని పూర్తి చేయకపోతే, మీ గ్యాస్ సబ్సిడీ శాశ్వతంగా నిలిచిపోయే ప్రమాదం ఉంది. అంతేకాదు మీ గ్యాస్ సిలిండర్ బుకింగ్ సేవలకు కూడా అంతరాయం కలగవచ్చు. గ్యాస్ సిలిండర్లపై సబ్సిడీని కొనసాగించడానికి ఇ-కేవైసీని తప్పనిసరి చేసినట్లు ఎల్పీజీ పంపిణీదారులు స్పష్టం చేశారు. నకిలీ కనెక్షన్లను అరికట్టడానికి, అర్హులైన వారికే సబ్సిడీ అందించడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మీ ఇ-కేవైసీ ని అప్‌డేట్ చేయడానికి జూన్ 30ని చివరి తేదీగా నిర్ణయించారు. కాబట్టి వినియోగదారులు ఆఖరి నిమిషం వరకు ఆగకుండా, అంతకంటే ముందే ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవడం ఉత్తమం.విధానం 1: గ్యాస్ కంపెనీ అధికారిక యాప్ ద్వారామీ గ్యాస్ కంపెనీ అధికారిక మొబైల్ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోండి.మీ గ్యాస్ కనెక్షన్‌కు లింక్ అయి ఉన్న మొబైల్ నంబర్‌తో లాగిన్ అవ్వండి.యాప్‌లోని వీఎ్రాతీశీటఅశ్రీవ ఆప్షన్‌పై క్లిక్ చేయండి.అక్కడ మీకు ్రూ+ వివరాల క్రింద వ-ఖ్జ ఆప్షన్ కనిపిస్తుంది. నిబంధనలు, షరతులను చదివి.. అంగీకరిస్తు్ను ్నాను పై క్లిక్ చేయండి.ఇప్పుడు మీ రిజిస్టర్డ్ మొబైల్‌కు వచ్చే ్రూ ద్వారా లేదా ఫేస్ స్కాన్ ద్వారా మీ గుర్తింపును ధృవీకరించి, సబ్మిట్ చేయండి.మీ వ-ఖ్జ 24 నుండి 48 గంటలలోపు అప్‌డేట్ అవుతుంది. విధానం 2: ఉమాంగ్ యాప్ ద్వారాఒకవేళ మీ గ్యాస్ కంపెనీకి ప్రత్యేక యాప్ లేకపోయినా, లేదా అందులో సాంకేతిక సమస్యలు వచ్చినా ప్రభుత్వ అధికారిక ఉమాంగ్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు:
మీ ఆధార్ వివరాలు ఎంటర్ చేసి, ్రూ లేదా బయోమెట్రిక్ ప్రక్రియను పూర్తి చేయండి.
ఆన్‌లైన్‌లో ఇ-కేవైసీ చేసేటప్పుడు ఫేస్ అథెంటికేషన్ కోసం గూగుల్ ప్లే స్టోర్ నుండి ప్రభుత్వ అధికారిక "ూఖఎష్టుఖూతీఖీఖఎవ=ఎ యాప్‌ను కూడా డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ మీ ఆధార్ కార్డుకు మొబైల్ నంబర్ లింక్ లేకపోతే మాత్రం, మీరు నేరుగా మీ గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి బయోమెట్రిక్ ద్వారా




# పెరుగుతున్న పెట్రోల్ ధరలు.. జీఎస్టీ విధిస్తే లీటర్ ఎంతకు వస్తుందో తెలుసా..?

మరోసారి వాహనదారులకు షాకిచ్చాయి చమురు కంపెనీలు. పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరిగాయి. గత ఐదు రోజుల్లో ధరలు పెరగడం ఇది రెండోసారి. పెట్రోల్ ధర 86 పైసలు, డీజిల్ ధర 83 పైసలు పెరిగాయి. ఇటీవల లీటర్ పెట్రోల్, డీజిల్‌పై 3 రూపాయల చొప్పున పెంచిన కేంద్రం.. తాజాగా మంగళవారం మరోసారి పెంచుతూ నిర్ణయం తీసుకుంది కేంద్రం. అయితే కేవలం నాలుగు రోజుల్లోనే మరోసారి పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం వాహనదారులను ఆందోళన కలిగిస్తోంది.పశ్చిమ ఆసియా సంఘర్షణ కారణంగా కీలకమైన సముద్ర వాణిజ్య మార్గమైన హోర్ముజ్ జలసంధి దిగ్బంధనానికి గురై, ప్రపంచం ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో మరింత ఇబ్బందిగా మారిపోయింది.ఈ ఏడాది ఫిబ్రవరి 28న ప్రారంభమైన అమెరికా-ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం నేపథ్యంలో బ్రెంట్ చమురు ధరలు రికార్డు స్థాయిలో ఉన్నాయి. ఈ ప్రాంతంలో దీర్ఘకాలిక కాల్పుల విరమణ కోసం అమెరికా, ఇరాన్‌లు మధ్యవర్తిత్వం వహించడానికి ప్రయత్నిస్తున్నందున, బ్రెంట్ చమురు ధర బ్యారెల్‌కు 100 డాలర్లకు పైగా కొనసాగుతోంది.బియ్యంకు పురుగు పడుతుందా? పురుగులు పోవడానికి వంటింటి ఈజీ టిప్స్!యుద్ధ పరిధి విస్తరించడంతో ప్రధాన ఇంధన సరఫరాదారులుగా ఉన్న పశ్చిమ ఆసియా దేశాలు కూడా దాని పరిధిలోకి వచ్చాయి. అయితే, ఇంధన కొరత లేదని, తమ వద్ద తగినంత ఇంధన లవాదిస్తూనే ఉంది.మే 12న కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్త అంతరాయాలు, పెరుగుతున్న ముడి చమురు ధరలు ఉన్నప్పటికీ, భారతదేశం స్థిరమైన ఇంధన ధరలను మరియు నిరంతర ఇంధన సరఫరాలను నిర్ధారించిందని, అదే సమయంలో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి దేశీయ ఎల్‌పిజి ఉత్పత్తిని గణనీయంగా పెంచిందని అన్నారు.



సోమవారం ,
మే 25, 2026
ప్రజావాణి తెలుగు దైలీ
12



# పెద్ది రిలీజ్ ఆపాలని చూస్తున్నారు.. ఆమరణ నిరహార దీక్ష చేస్తా

మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా పెద్ది. తొలి చిత్రం ఉప్పెనతో బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన డైరెక్టర్ బుచ్చిబాబు దర్శకత్వంలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న సినిమా ఇది. దీంతో ఈ ప్రాజెక్ట్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి.మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ పెద్ది. ఈ సినిమా కోసం అభిమానులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. బుచ్చిబాబు సన దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా జూన్ 4న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా విడుదలకానుంది. ఈ సినిమాలో రామ్ చరణ్ కు జోడీగా జాన్వీ కపూర్ నటిస్తుంది. అలాగే ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా రిలీజ్ విషయంలో చాలా గందరగోళం నెలకొన్న విషయం తెలిసిందే. దాంతో విడుదల ఆలస్యం అవుతూ వచ్చింది. ఆతర్వాత మొత్తంగా జూన్ 4న సినిమా విడుదలకు సిద్ధం అయ్యింది. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో ప్రమోషన్స్ కూడా మొదలు పెట్టింది పెద్ది సినిమా టీమ్. ఇటీవలే విడుదలైన ఈ సినిమా ట్రైలర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఈ ట్రైలర్ సినిమా పై అంచనాలను భారీగా పెంచేసింది. దాంతో ఈ సినిమా కోసం ఈగర్ గా ఎదురుచూస్తున్నారు.కాగా ఇప్పుడు పెద్ది సినిమా రిలీజ్ పై మరో గందరగోళం నెలకొంది. ఆంధ్రలో సినిమాకు ఎలాంటి ఇబ్బంది లేకపోయినప్పటికీ తెలంగాణలో సినిమాలో విడుదలవుతుందా.? లేదా.? అన్న సందేహం నెలకొంది. తాజాగా తెలంగాణ ఎగ్జిబిటర్లు శనివారం తెలుగు ఫిలిం ఛాంబర్‌లో మాట్లాడుతూ.. 'పెద్ది'కి పర్సంటేజీ ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. దాంతో పెద్ది రిలీజ్ పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దాంతో నిర్మాత నట్టికుమార్ షాకింగ్ కామెంట్స్ చేశారు. పెద్ది సినిమా విడుదల అవ్వకపోతే నిరాహార దీక్ష చేస్తా అని చెప్పుకొచ్చారు.'మీకు మంగళవారం నైట్ వరకు ఎదురుచూస్తాం.. ఎదచేశారు. పెద్ది సినిమా విడుదల అవ్వకపోతే నిరాహార దీక్ష చేస్తా అని చెప్పుకొచ్చారు.'మీకూ ఒకటి డిసైడ్ అవ్వండి.. మీరు పెద్ది సినిమాని ఆపాలని చూస్తే.. బుధవారం(మే 27) ఉదయం 10 గంటల నుంచి తెలుగు ఫిలిం ఛాంబర్ ఆధ్వర్యంలో ఆమరణ నిరహార దీక్షకు కూర్చుంటా.. చిరంజీవిగారి దగ్గరకు వెళ్దాం.. చిరంజీవి గారితో మాట్లాడదాం.. పెద్దలందరూ కలిసి పర్సంటేజీ విషయంలో ఓ నిర్ణయం తీసుకున్నారు. దాన్ని ఇప్పుడు మళ్లీ మీరు వెతిరేకించడం ఎంతవరకూ కరెక్ట్.?మీ వెనకాల కొంతమంది ఆడిస్తున్నారు. ఆ ఆటకు బలికావద్దు అంటూ నట్టికుమార్ చెప్పుకొచ్చారు. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.



# నెట్టింట స్విమ్‌సూట్ వీడియోల కలకలం

ఈ టెక్నాలజీ యుగంలో ఏది నిజమో... ఏది అబద్ధమో... నమ్మడమే కష్టంగా ఉంది. తిమ్మిని బమ్మి చేస్తున్న కేటుగాళ్లు.. సెలబ్రిటీల కళ్లలో నలుసుగా మారుతున్నారు. వారు చేస్తున్న తింగరి చేష్టలకు... సినీ స్టార్స్ ఇబ్బంది పడుతున్నారు. ఇప్పుడీ జాబితాలో నటి రుక్మిణి వసంత్ కూడా చేరారు. ఆమెకు సంబంధించిన ఫేక్ వీడియోలు, ఫొటోలు వైరల్ కావడం కలకలం రేపుతోంది. అయితే, సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు హీరోయిన్ రుక్మిణి వసంత్. అవి ఏఐ టెక్నాలజీతో సృష్టించిన ఫేక్ చిత్రాలని ఇన్స్టాగ్రామ్ స్టోరీలో స్పష్టం చేశారు. ఇది కచ్చితంగా, వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమేననీ.. బాధ్యులపై లీగల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
గ్రీన్ బికినీ ధరించి స్విమ్మింగ్ పూల్‌లోకి వెళుతున్నట్లుగా ఉన్న ఓ మహిళ ఫొటోలు, వీడియో క్లిప్‌లు ఆన్‌లైన్‌లో విపరీతంగా చక్కర్లు కొడుతున్నాయి. చాలామంది నెటిజన్లు ఇది రుక్మిణి వసంత్ 'మొదటి బికినీ షూట్' అంటూ ప్రచారం చేయడంతో గందరగోళం ఏర్పడింది. దీంతో అలెర్టయిన రుక్మిణి తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా దీనిపై పూర్తి వివరణ ఇచ్చారు. ఇలాంటి తప్పుడు కంటెంట్‌ను షేర్ చేయొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం యశ్‌తో 'టాక్సిక్', జూనియర్ ఎన్టీఆర్‌తో 'డ్రాగన్' సినిమాల్లో నటిస్తున్న రుక్మిణి.. సంప్రదాయ బద్ధంగా ఉంటుందనే ఇమేజ్‌ని సొంతం చేసుకున్నారు. అయితే, సడెన్‌గా సోషల్ మీడియాలో వైరల్ అయిన ఈ వీడియోలు ఒక్కసారిగా ఆమెను షాక్‌కు గురిచేశాయి. దీంతో బికినీ ఫోటోషూట్ ఫేక్ చిత్రాలపై తీవ్రంగా స్పందించారు. ఈ వ్యవహారంపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు వార్నింగ్ ఇచ్చారు.అయితే, ఈవెంట్స్‌లో ఫొటోగ్రాఫర్స్... హీరోయిన్లను అసభ్యకర కోణాల్లో ఫొటోలు తీయడాన్ని గతంలోనే తప్పుబట్టారు రుక్మిణి. తమ శరీర భాగాల్ని జూమ్ చేసి ఫొటోలు తీయాల్సిన అవసరమేంటని ప్రశ్నించారు . అయితే ఇప్పుడు ఆవిడకు సంబంధించి అసభ్యకర ఫేక్ ఫొటోలు, వీడియోలే వైరల్ కావడం చర్చనీయాంశమవుతోంది.అయితే, ఫేక్ వీడియోల ఉదంతం.. కొత్తదేం కాదు. పెరుగుతున్న టెక్నాలజీని అడ్డదిడ్డంగా వాడేసుకుంటున్న కొందరు ఆకతాయిలు... సెలబ్రిటీలే లక్ష్యంగా ఌ× డీప్ ఫేక్ వీడియోలు, ఫొటోలు క్రియేట్ చేసి.. సోషల్ మీడియాలోకి వదులుతున్నారు. బాలీవుడ్ బ్యూటీ ఐశ్వర్యారాయ్ మొదలు, టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి వరకు.. ఎంతో మంది స్టార్స్ ఈ ఌ× డీప్ ఫేక్ వీడియోల బాధితులే. ఌ× టెక్నాలజీ ఉపయోగించి, చేయని వాటిని చేసినట్టు చూపిస్తున్నారు కేటుగాళ్లు. సెలబ్రిటీల ఇమేజ్ డ్యామేజ్ అయ్యేలా, అసభ్యకరమైన వీడియోలను సృష్టిస్తున్నారు. దీంతో స్టార్స్‌కి టెన్షన్ తప్పడం లేదు.



# అతడికి 32.. ఆమెకు 19.. ఇద్దరూ తోపు హీరోహీరోయిన్లే..

దక్షిణాది చిత్రపరిశ్రమలోనే తక్కువ సమయంలో స్టార్ డమ్ సంపాదించుకున్న హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. కానీ కెరీర్ మంచి పీక్స్ లో ఉండగానే పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమైన వారి గురించి చెప్పక్కర్లేదు. అందులో ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న తార ఒకరు. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటించి పాపులర్ అయ్యింది. కానీ ఆమె ప్రేమ, పెళ్లి వార్తలు అప్పట్లో ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? ఇప్పటికీ అందం, అభినయంతో ప్రేక్షకుల హృదయాలు దోచుకుంటున్ నజ్రియా నజీమ్. నేరమ్ సినిమాతో తమిళ చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత అట్లీ తెరకెక్కించిన రాజా రాణి సినిమాతో తమిళంలోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ మూవీని తెలుగులోన రిలీజ్ చేయగా భారీ విజయాన్ని అందుకుంది. ఈ మూవీ సౌత్ ఇండస్ట్రీలో ఆమె ఓవర్ నైట్ స్టార్ అయ్యింది.రాజా రాణి తర్వాత ఆమెకు వరుస అవకాశాలు క్యూ కట్టాయి. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో నటించి మెప్పించింది. కెరీర్ మంచి పీక్స్ లో ఉండగానే మలయాళీ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. అప్పుడు ఆమె వయసు కేవలం 19 సంవత్సరాలు మాత్రమే. అలాగే పెళ్లి సమయానికి ఫహద్ వయసు 32 సంవత్సరాలు. దీంతో అప్పట్లో వారిద్దరి ప్రేమ, పెళ్లి చర్చనీయాంశంగా మారింది. పెళ్లి తర్వాత కొన్నాళ్లపాటు సినిమాలకు దూరంగా ఉన్న ఆమె తర్వాత నెమ్మదిగా ఇండస్ట్రీలోకి రీఎంట్రీ ఇచ్చింది. తెలుగు, తమిళం, మలయాళంలో వరుస సినిమా అవకాశాలు అందుకుంటూ తిరిగి బిజీ అయ్యింది. స్టార్ నాని నటించిన అంటే సుందరానికి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది

# బిగ్గెస్ట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'సేవ్ ది టైగర్స్ -- సీజన్ 3 వచ్చేస్తోంది




2023లో వచ్చిన 'సేవ్ ది టైగర్స్' ఫ్రాంచైజీ ఫ్యామిలీ ఆడియెన్స్‌కు బాగా కనెక్ట్ అయ్యింది. ప్రతి ఒక్కరి హృదయాల్లో ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది. తాజాగా రూపొందుతోన్న సేవ్ ది టైగర్స్ సీజన్ 3కి మహి వి.రాఘవ్, ప్రదీప్ అద్వైతం షో రన్నర్స్. ఈ సీజన్ మరింత అసక్తికరమైన ట్విస్టులు, కొత్త పాత్రలతో ప్రేక్షకులను అలరించటానికి సన్నద్ధమవుతోంది. తాజాగా రిలీజ్ చేసిన 'సేవ్ ది టైగర్స్ సీజన్ 3' పోస్టర్ చూస్తుంటే కథలో ఆసక్తికరమైన కాస్మిక్ ట్విస్ట్ ఉండబోతుందనే విషయం తెలుస్తోంది. రెండు వైవిధ్యమైన ప్రపంచాల మధ్య జరిగే ప్రత్యేకమైన సోషల్ ఎక్స్‌పెరిమెంట్ కథను మరింత ఆసక్తికరంగా మార్చనుంది. ఈ అంశం మొత్తం కథను సరికొత్త పంథాలో ప్రేక్షకులను అందించనుంది. మూడు జంటలు.. అందులోని భర్తలు పడే ఇబ్బందులు.. వారి చుట్టూ తిరిగే కామెడీ డ్రామాకు కాస్మిక్ ట్విస్ట్ అనేది ఎగ్జయిటింగ్ కాన్సెప్ట్‌గా మారింది. ఇది కథను సరికొత్త విధానం చూపించటంతో పాటు సమాజంపై అర్థవంతమైన వ్యాఖ్యానానికి కూడా అవకాశం దక్కనుంది. దీంతో ప్రేక్షకులు మరోసారి నవ్వులు, రిలేషన్‌షిప్ సమస్యలు, సరదా, కామెడీ డ్రామా ఇలా అన్నీ అంశాలు కలిసున్న ఆల్ ఇన్ వన్ ప్యాకేజ్‌గా

# ఆ ట్రాన్స్‌ఫర్మేషన్ ఏంటి తారక్ భయ్యా

## ఒక్క మాట కోసం 15 కిలోలా



గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ తన పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన 'డ్రాగన్' ఫస్ట్ గ్లింప్స్ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తారక్ కొత్త లుక్, ఆ గంభీరమైన అవతారం చూసి ఫ్యాన్స్ థ్రిల్ అవుతున్నారు. అయితే, ఈ ఫిజిక్ వెనుక ఆయన పడ్డ కష్టం, చూపిన అంకితభావం మాటల్లో చెప్పలేనిది. ఈ సినిమా కోసం ఎన్టీఆర్ ఏకంగా 15 కిలోల బరువు తగ్గి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ విషయాన్ని స్వయంగా దర్శకుడు ప్రశాంత్ నీల్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు.15 కిలోల బరువు తగ్గేలా చేసిన ఒక్క మాట..దాదాపు ఏడాదిన్నర క్రితం షూటింగ్ ప్రారంభానికి ముందు లుక్ టెస్ట్ జరిగినప్పుడు, పాత్రకు తగ్గట్టుగా ఎన్టీఆర్ మరింత షార్ప్‌గా కనిపిస్తే బాగుంటుందని ప్రశాంత్ నీల్ చిన్న సూచన చేశారు. "ఒక హంతకుడి (ూంయిఙంంఱఅ) పాత్ర కోసం నువ్వు కాస్త బక్కగా తయారైతే బాగుంటుంది" అని ప్రశాంత్ నీల్ సరదాగా అన్న మాట.. ఎన్టీఆర్ దృష్టిలో ఒక ఛాలెంజ్‌గా మారింది. ఆ ఒక్క మాట కోసం ఆయన తనను తాను మార్చుకునే ప్రక్రియ మొదలుపెట్టారు.తారక్ ఎంతలా డెడికేటెడ్ అంటే, ప్రశాంత్ నీల్ ఎన్నిసార్లు వద్దని వారించినా ఆయన ఆగలేదు. "అతను బక్కచిక్కి, పాలిపోయినట్లు కనిపిస్తుంటే నాకు భయం వేసింది. చాలాసార్లు ఆపేయమని చెప్పాను, కానీ తారక్ వినలేదు" అని ప్రశాంత్ నీల్ ఆవేదనగా గుర్తుచేసుకున్నారు. ఎన్టీఆర్ పడుతున్న కష్టం చూసి ఆయన భార్య, తల్లి, స్నేహితులు మరియు టీమ్ సభ్యులందరూ దర్శకుడిపైనే ఆగ్రహం వ్యక్తం చేశారట. ఈ మార్పు వెనుక ఉన్న కష్టం చూసి తారక్ నిజంగా బాధపడ్డారని, కానీ చివరకు వచ్చిన రిజల్ట్ చూసి అంతా సంతోషించారని ప్రశాంత్ నీల్ వివరించారు.50 రోజుల్లో 9.5 కిలోల తగ్గింపు!కేవలం బరువు తగ్గడమే కాదు, ఒక లీన్ అండ్? ఎజైల్ ఫిజిక్ కోసం ఎన్టీఆర్ తన బాడీని పూర్తిగా రీ-డిజైన్ చేసుకున్నారు. ఈ ప్రక్రియలో ఆయన 50 రోజుల్లోనే ఏకంగా 9.5 కిలోల మజిల్ మాస్‌ను తగ్గించుకున్నారు. దీని కోసం ఆయన తన ఫిట్‌నెస్ రొటీన్‌ను పూర్తిగా మార్చేశారు. హెవీ మజిల్-బిల్డింగ్ వర్కవుట్స్ పక్కన పెట్టి, ఫంక్షనల్ మూమెంట్స్ మరియు కార్డియో-ఫోకస్డ్ ఎక్సర్‌సైజ్‌లపై దృష్టి సారించారు.ఎన్టీఆర్ పర్సనల్ ట్రైనర్ కుమార్ మన్నవ తెలిపిన వివరాల ప్రకారం, ఈ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం ఆయన డైట్ కూడా పూర్తిగా మారింది. సాధారణంగా మజిల్ గెయిన్ కోసం హై-ప్రోటీన్ డైట్ తీసుకుంటారు, కానీ ఈ పాత్ర

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com